సంపుటము VIII
నెం. 1

20 డిసెంబరు, 1993,
సోమవారము,
(శక సం. 1915,
అగ్రహాయణ 29).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక

| | | పేజీ.నెం. |
|---|---|---|
| సంతాప ప్రతిపాదనలు | ... | |
| (1) ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు శ్రీమతి టి. సరస్వతమ్మ మృతి పట్ల సంతాపము | | 1 |
| (2) ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీ పాటి రాజం మృతిపట్ల సంతాపము. | ... | 7 |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1993.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి |
| | : శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ |
| | : శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | : శ్రీ మహమ్మద్ రజబ్ అలీ |
| | : శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| కార్యదర్శి | : శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | : శ్రీ ఎ. సత్యనారాయణ మూర్తి |
| | : శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| | : శ్రీ టి.ఎస్. రామచంద్రరావు |
| సహాయ కార్యదర్శులు | : శ్రీ ఎన్. స్నైలాస్ |
| | : శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| | : శ్రీ బి. సుబ్బారావు |
| | : శ్రీ హెచ్. మణిభూషణాచారి |
| | : కుమారి ఓ. ఇందిరాదేవి |
| | : శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| | : శ్రీ సి. విద్యాసాగర్ |
| | : శ్రీ బి.వి. శర్మ |
| | : శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| | : శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| చీఫ్ రిపోర్టరు | : శ్రీ టి.వి. సత్యనారాయణ |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదకొండవ సమావేశము : మొదటి రోజు)

---

సోమవారం 20 డిశంబరు, 1993

---

(సభ సాయంకాలం 4 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

## సంతాప ప్రతిపాదనలు

### (1) ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీమతి టి. సరస్వతమ్మ మృతిపట్ల సంతాపము

Mr. Speaker:- 'This House places on record its deep sense of sorrow at the demise of Smt. T. Saraswathamma, Member of the A.P. Legislative Assembly and conveys its deep sence of sympathy to the members of the bereaved family.

ముఖ్యమంత్రి (శ్రీ కె. విజయభాస్కరరెడ్డి):- "ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యురాలు, శ్రీమతి టి. సరస్వతమ్మగారి మృతిపట్ల ఈ సభవారు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియ చేస్తున్నారు".

శ్రీమతి టి. సరస్వతమ్మగారు తొలిసారిగా 1989 సంవత్సరములో విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం నుంచి ఎన్నిక అయ్యారు. వారిది శ్రీకాకుళం జిల్లా తనకలదుగ్గి వలస గ్రామం. వారు 1988 సంవత్సరములో రాజకీయాలలోకి వచ్చారు. వారు తమ నియోజకం అభివృద్ధికై కృషి చేశారు. వారికి మెదడు నరాలలో నీరు చేరడం వలన తొందరలోనే వారి ఆరోగ్యం క్షీణించి సెప్టెంబరు ఆరవ తేదీన మరణించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఎచ్చెర్ల):- శ్రీమతి టి. సరస్వతమ్మగారు గత సమావేశాలలో మాతోపాటు ఈ సభలో ఉండేవారు. మా దురదృష్టము యిప్పుడు సభలో వారు లేకుండా పోయారు. ముఖ్యంగా వారు మాకు చాలా దగ్గర వారు. వారి యొక్క కుటుంబానికి మా కుటుంబానికి చాలా సన్నిహితమైన సంబంధాలు ఉన్నాయి. వారి భర్తగారు మా తండ్రిగారికి ప్రియమిత్రులు. వారి గ్రామానికి మా గ్రామానికి మధ్య దూరము 15 కిలో మీటర్లు. వారి మరణం చాలా తీరని లోటు. మొన్నటి వరకు వారు చాలా ఉత్సాహంగా సభలో మాట్లాడుతూ ఉండేవారు. చిట్టచివరకు – శాసనసభ్యులు

---

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ శివారెడ్డిగారు చంపబడిన తరువాత వారి సతీమణి దగ్గరకు వచ్చి నిరాహార దీక్ష చేసి నప్పుడు వారికి ధైర్య వచనాలు చెప్పేవారు. ఎదుటనే వారి క్వార్టరు ఉండేది. వారు మరుసటి రోజున అనారోగ్యానికి గురి అయ్యారు. మా జిల్లా శాసనసభ్యులు శ్రీ కలమట మోహనరావుగారు వారిని హాస్పిటల్‌లో జాయిన్ చేశారు. తరువాత కొన్ని రోజులకే వారు మరణించారు. వారి మరణం మా పార్టీకి తీరని లోటు. వారి ఆత్మకు శాంతి కలగాలని, కోరుతూ వారి కుటుంబానికి మా పార్టీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్).- శ్రీమతి టి. సరస్వతమ్మగారు మృతి చెందారు. శివారెడ్డిగారి మీద, కళావెంకటరావుగారి మీద బాంబుల దాడి జరిగిందని, ఆ వెంటనే శివారెడ్డిగారు చనిపోయారని తెలిసి వారు షాక్ తిని అన్‌కాన్సెస్ అయినారు. స్పృహ తప్పినారు. వారు చాలా మితభాషి. వారు ఈ శాసనసభలో ఎన్నో సమస్యలు తమ ద్వారా ఈ సభ దృష్టికి తీసుకుని వచ్చేవారు. వారు వారి నియోజకం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేసేవారు. వారి ఆత్మకు శాంతి కలగాలని మా పార్టీ వైపు నుంచి సంతాపాన్ని ప్రకటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియచేస్తూ యింతటితో ముగిస్తున్నాను.

శ్రీ యస్. రాఘవరెడ్డి (నక్రేకల్):- శ్రీమతి టి. సరస్వతమ్మగారు మృతి చెందడం అనేది చాలా బాధాకరమైన విషయం. ఆమె పెద్ద వయస్సు కలిగిన వారు కాదు. 50 సంవత్సరాలకు యిటు అటు ఉన్నవారు. అసలే మహిళా శాసనసభ్యులు ఎన్నిక కావడం అనేది చాలా తక్కువ అని అనుకుంటున్నప్పుడు వారి టరము పూర్తి కాకుండా వారు అకాల మరణానికి గురి కావడం అనేది మనం అందరం విచారించవలసిన విషయం. సభలో వారు లేకుండా పోవడం, వారి సేనలు లేకుండా వారి నియోజకవర్గము ప్రజలకు దూరము కావడం అనేది చాలా విచారకరమైన విషయం వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, వారి కుటుంబానికి మా ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నాను.

శ్రీ కె. యర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం):- శ్రీమతి టి. సరస్వతమ్మగారు చనిపోవడం అనేది మా శ్రీకాకుళం జిల్లాకే కాక, అందరికి తీరని లోటు మొన్న జరిగిన ఆటల పోటీలలో ఆమె చాలా చురుకుగా పాల్గొన్నారు. వారు ప్లానింగు బోర్డు సమావేశాలలో చురుకుగా పాల్గొనే వారు. వారి నియోజకవర్గపు సమస్యలు సభ దృష్టికి తీసుకుని వస్తూ ఉండేవారు. వారు చాలా ఉత్సాహంగా పాల్గొంటూ చాలా సమయస్ఫూర్తిని ప్రదర్శించేవారు ఆ వయస్సులో. వారు మరణించడం అనేది చాలా తీవ్రమైన బాధగా ఉంది. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని మా పార్టీ తరఫు నుంచి తెలియచేస్తూ తమరు ఈ అవకాశం నాకు యిచ్చి నందులకు తమరికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్) :- శ్రీమతి టి. సరస్వతమ్మగారి గురించి నేను శ్రీకాకుళం జిల్లాలో పర్యటించినప్పుడు ఆమె ప్రాతినిధ్యము వహిస్తున్న నియోజకవర్గానికి సేవలు అందించడమే కాకుండా ఆమె ఆ జిల్లాలో అందరికి సేవలు అందిస్తున్నారని మా పార్టీ కార్యకర్తలు నాకు తెలియజేయడం జరిగింది. ఆమె తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు అయినప్పటికి ఈ పార్టీ ఆ పార్టీ అని తారతమ్యం లేకుండా అందరికి సేవలు అందించేవారు. అటువంటి వారు అంతటి అంకితభావంతో సేవలు అందించేవారిని అటువంటి శాసనసభ్యురాలిని మనం కోల్పోవడం అనేది చాలా దురదృష్టంగా భావిస్తున్నాను. ఈ సభలో ఎన్నో సమస్యలను చాలా ఉత్సాహంగా ఈ సభలో తీసుకుని వచ్చిన సంఘటనలను, శాసన సభ్యులు, మహిళా శాసనసభ్యురాళ్ళు కూడా ఈనాటికి మరచిపోలేరు. ఆమె చనిపోవడం అనేది ఈ సభలోని శాసనసభ్యులందరికి తీరని లోటు అని మనవిచేస్తున్నాను. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ధైర్యసాహసాలు యివ్వాలని భగవంతుని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు మా పార్టీ తరఫున నుంచి ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను.

శ్రీ యన్. వి. కృష్ణయ్య (సిరిసిల్ల) :- విజయనగరం జిల్లా, చీపురుపల్లి నియోజకవర్గము శాసనసభ్యురాలు అకాల మరణానికి గురి కావడం పట్ల నా ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియ చేస్తున్నాను.

---

شری سید سجاد :۔ جناب اسپیکر صاحب شریمتی سرسوا تما کے انتقال پر میں اور ہماری پارٹی ان کے افراد خاندان کے غم میں برابر کے شریک ہیں۔ جب کبھی بھی مسلمانوں پر پولیس کا ظلم ہوتا تھا اسکے خلاف وہ بھی ہمارے ساتھ شریک ہوتی تھیں ۔ حالانکہ ان کو اردو نہیں آتی تھی ۔ پھر بھی ہم سے پوچھ لیتی تھیں ۔ اور ہمیں تیقن دیتی تھیں کہ میں بھی آپ کے مسائل کو حل کروانے کے سلسلہ میں مدد کرونگی ۔ ان کے انتقال پر ان کے افراد خاندان کے غم میں، میں اور ہماری پارٹی برابر کے شریک ہیں ۔

ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య) :- అధ్యక్షా, శ్రీమతి టి. సరస్వతమ్మగారు ఆగష్టు శాసనసభ సమావేశాల్లో చివరి సమయంలో లేకుండా వుండి, ఈ రోజు జరుగుచున్న శాసనసభా సమావేశంలో లేకపోవడం తీరని లోటుగా భావిస్తున్నాను. శ్రీమతి సరస్వతమ్మగారు సేవాతత్పరురాలు. ఆమెలో ఆవేశమనేది లేదు. తన నియోజకవర్గ సమస్యల గురించేగాక, వారు రాష్ట్రాభివృద్ధి కోసము ఆరాటపడే వారు. వారు మధ్య వయస్సులోనే దివంగతులు కావడం చాలా బాధాకరమైన విషయంగా భావిస్తున్నాను. వారి ఆత్మకు భగవంతుడు శాంతి కలుగజేయాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యము, శక్తిని భగవంతుడు ప్రసాదించాలని కోరుతూ, సెలవు తీసుకొంటున్నాను.

20 డిసెంబరు, 1993 సంతాప ప్రతిపాదనలు : (1) ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులు శ్రీమతి టి. సరస్వతమ్మ మృతిపట్ల సంతాపము.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (వినుకుండ):- అధ్యక్షా, తోటి శాసనసభ్యురాలు శ్రీమతి టి. సరస్వతమ్మగారు ఎంతో నిరాడంబరంగా అసెంబ్లీలో వచ్చి కూర్చునే వారు. వారు అసెంబ్లీ సమావేశాల్లో పెద్దగా మాట్లాడకపోయినా, వారు ఎంతో ఆసక్తితో, ఎక్కువ టైం అసెంబ్లీలో కూర్చొని, తోటి సభ్యులతో పార్టీ విభేదాలు వదలిపెట్టి, చక్కగా మాట్లాడే వారు. ఎప్పుడూ నవ్వుతూ వుండేవారు. వారు ఆసుపత్రిలో వున్నప్పుడు, ముఖ్యమంత్రిగారితో చాలా మంది సభ్యులు శమంతకమణి, వరలక్ష్మిగారు కూడా వెళ్లి చూసివచ్చాము. కాని చివరిసారి వీలులేక వెళ్ళలేకపోయాను. వారి నియోజకవర్గములో సరస్వతమ్మగారికి మంచి పేరు వుంది. వారి అకాల మరణానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడిని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

యువజన సంక్షేమం, స్వయం ఉపాధికల్పనా శాఖామంత్రి (శ్రీ డి. ప్రసాదరావు):- అధ్యక్షా, కీ.శే. శ్రీమతి టి. సరస్వతమ్మగారు విజయనగరం జిల్లా, చీపురుపల్లి నియోజకవర్గం నుండి ఎన్నికయినప్పటికీ, వారు శ్రీకాకుళము జిల్లాకు చెందినవారయినా, ఎక్కువ శాతం వారు, వారి నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి తోడ్పడేవారు. వారు 1989లో శాసనసభకు ఎన్నికయినప్పటి నుండి వారు గానీ, వారి భర్త గానీ, వారి కుటుంబము గాని రాజకీయాలలో చైతన్యవంతంగా, ఆ ప్రాంతములోని ప్రజలకు ఎనలేని సేవచేశారు. అటువంటి కుటుంబము వారిది. శ్రీమతి సరస్వతమ్మగారు నిర్మొహమాటంగా అనేక సందర్భాలలో, ఆ ప్రాంత సమస్యల గురించి, ముఖ్యమంత్రిగారు వద్దకు గాని మంత్రుల వద్దకు గాని పోయినప్పుడు నిస్వార్థముతో మాట్లాడే స్వభావంగల శాసనసభ్యురాలు వారు. వారి అకాల మరణము శ్రీకాకుళము జిల్లాకు, శాసనసభకు తీరని లోటు. వారి ప్రాంతాలలోని కార్యక్రమాలకు దోహదముచేసే అవకాశము లేకుండాపోయినందుకు చాలా చింతిస్తూ, శ్రీమతి సరస్వతమ్మగారికి ఈ సందర్భంగా నేను నా యొక్క ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తము చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు అందరికి నా సానుభూతిని తెలియచేస్తూ, ముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

అటవీ శాఖామంత్రి (డా. పి. జగన్‌మోహన్‌రావు):-అధ్యక్షా, శ్రీమతి టి. సరస్వతమ్మగారు శ్రీకాకుళము జిల్లాకు చెందినవారు, వారు మంచి వ్యక్తి. వారు ప్లానింగ్ బోర్డు మీటింగులకు అటెండ్ అయినప్పటికీ ముఖ్యంగా మహిళల సమస్యల విషయంలో చాలా శ్రద్ధ చూపే శాసనసభ్యురాలు వారు. వారు ఏ మంత్రి దగ్గరకు వెళ్లినా, తన నియోజకవర్గ (విజయనగరం, చీపురుపల్లి) ప్రజల సమస్యల గురించే మాట్లాడడంతప్ప, ఇతర విషయాలకు పోయెడివారు కాదు. ఇతరులతో మాట్లాడేటప్పుడు, ఎంతో సహనముతో, పోట్లాట లేకుండా మంచిగా మాట్లాడే శాసనసభ్యురాలు వారు. వారి నియోజకవర్గములో, వారి స్వంత జిల్లాలో మంచిపేరు తెచ్చుకొన్నారు. ఆమె అకాల మృతిపట్ల నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

Minister for Culture and Tourism (Dr. J. Geeta Reddy):- Mr. Speaker, Sir, I feel very emotionally disturbed that a lady like Mrs. Saraswathamma, though, she did not belong to our Party, had to die much before the time. As it is, the number of lady legislators is few and to lose one among us is really a big blow to the ladies in the public field. I used to admire her from a distance. I never really had a chance to talk to her. So timid she seemed as you looked at her. But, she was one of those committed, sincere and dedicated people. I think such people are very rare today. I pray to the God to give courage to her family to bear the loss and may the God bless so.

Sri P. Ashoka Gajapathi Raju (Vizianagaram):- Sir, Saraswathamma was a senior colleague of us. Though hailing from Srikakulam district her constituency not only covered two mandals of Vizianagaram district but also Srikakulam district. Hence, she was very active at the local level in both these districts. She was active so much and was very concerned about the political issues. She was extremely concerned about the vanishing development in our State. Unfortunately, she was a little aged though she came from a rich political family whose services in that area is known to all those who represented Srikakulam and Vizianagaram districts.

It is unfortunate that a bomb attack in our Capital which took the life of one of our legislators, injured Kala Venkata Rao who is also legislator and also injured a former Deputy Speaker, was the cause of her shock from which she never recovered. I personally feel that the best type of tribute that one can pay to the peace loving Saraswathamma is that such actions - political violence - be removed from not only our State but our country.

I join the Leader of the House in supporting this Resolution and convey my deep symopathies to the bereaved family.

---

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):- అధ్యక్షా, విజయనగరం జిల్లా, చీపురుపల్లి నియోజకవర్గములో ఎన్నికయిన శాసనసభ్యురాలు శ్రీమతి సరస్వతమ్మగారు. వారి అకాల మరణానికి నేను చాలా చింతిస్తున్నాను. ఆమె భర్తగారు కూడా సమితి ప్రెశిడెంటుగా పనిచేసి వున్నారు. వారిది రాజకీయ కుటుంబము. వారు అంటే శ్రీమతి సరస్వతమ్మగారు 1989లో శాసనసభకు ఎన్నికయి, వారి నియోజకవర్గములో మంచి కార్యక్రమాలు చేస్తూ, ఆమె ప్రజలకు ఎనలేని సేవ చేశారు. వారు లేనిలోటు నాకు చాలా బాధగా వుంది. మా పార్టీ ఒక మంచి శాసనసభ్యురాలిని పోగొట్టుకున్నందుకు నాకెంతో బాధగా వుంది. అందరిని నవ్విస్తూ, చక్కగా, మహిళా సభ్యులతో కలసిమెలసి వుంటూ, వారు ఆటలలో, పాటలలో పాల్గొంటూ, వున్నత భావాలుకల వ్యక్తి వారు. వారినాడు లేకపోవడం

నేను ఎంతో బాధపడుతూ, వారి ఆత్మకు శాంతి కలుగజేయాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

4.20 సా. శ్రీ టి. సీతారామ్ (ఆమదాలవలస):- అధ్యక్షా, టంకాల సరస్వతమ్మగారి మరణం మా పార్టీకే కాకుండా - ఈవేళ మన శాసనసభలో వారు లేరు - అలాగే నియోజకవర్గానికి, మా జిల్లాకు కూడా తీరని లోటు. ఎందుకంటె వారు ఒక మంచి రాజకీయ - పొలిటికల్ ఫామిలీ నుంచి వచ్చారు. ఆమె భర్తగారు కూడా దీర్ఘకాలముగా మరి అక్కడ సమితి అధ్యక్షులుగా పనిచేశారు. వారి సతీమణిగా ఏజీలో కాస్త వయస్సు మళ్లిన వ్యక్తి అయినప్పటికి ప్రజా సమస్యల పట్ల స్పష్టమైన అవగాహనతో తన నియోజకవర్గానికి సేవలు అందించారు. అంతేకాకుండా ఆ కుటుంబానికి, అట్లాగే రాజకీయంగా మా జిల్లాలో ఉన్నటువంటి అన్ని ఫామిలీస్‌కి కూడా మంచి సంబంధ బంధవ్యాలతో ఎంతో ఆత్మీయతతో ఉన్నటువంటి ఆ కుటుంబం నుంచి ఆమె శాసనసభ్యురాలిగా ఎన్నికైనారు. ఆమె మరణం అన్నటువంటిది రాజకీయంగా అక్కడ జిల్లాకు ఎంతో లోటు ఉన్నప్పటికి వ్యక్తిగతంగా ఆ కుటుంబానికి తీరని లోటు. కనుక వారి ఫామిలీ మెంబర్స్‌కి, అట్లాగే వారికి మంచి జరగాలని కోరుతూ నా తాలూకు సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ జి. అప్పలసూర్యనారాయణ (శ్రీకాకుళం):- అధ్యక్షా, టంకాల సరస్వతమ్మగారు అకాల మరణం మాకు చాలా బాధ కలిగిస్తున్నది. వారి భర్తగారు మొదటి నుంచి కూడా, అక్కలనాయుడుగారు మా శ్రీకాకుళం జిల్లాలో ఆయనకు ఒక ప్రత్యేక స్థానం ఉండడం వల్ల జిల్లాలో చాలా రోజులు రాజకీయం చేయడం వల్ల సరస్వతమ్మగారు కూడా భర్తతో మా శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి కోసమని చెప్పి చాలా కృషి చేయడం జరిగింది. ఆ కృషికి గుర్తింపుగా 1989లో శాసనసభ్యురాలిగా విజయాన్ని పొందిన తరువాత, నా వ్యక్తిగత అభిప్రాయం ఆవిడ చాలా మంచి ఆవిడ. ఏ విషయమైనా సరే నిక్కచ్చిగా మాట్లాడడం అనేది ఆమెకు మొదటి నుంచి తెలుసు నాకన్నా ముందు మాట్లాడిన వక్తలు తెలిపినట్లు డిస్ట్రిక్ట్ ప్లానింగ్ బోర్డు మీటింగ్స్‌లో, శాసనసభలో కానివ్వండి, ఎక్కడయినా సరే ఒక మంచి కోసమని చెప్పి పని చేయాలని, అభివృద్ధి కోసం పనిచేయాలని ఒక దృఢ సంకల్పం ఉన్న వ్యక్తి. అటువంటి మంచి వ్యక్తి ఆ రోజున చూశాను. ఆవేళ ఈ బాంబు దాడి జరిగిన తరువాత నేను క్వార్టర్‌కి వెళ్లిన తరువాత ఆవిడ చాలా బాధను వ్యక్తం చేయడమే కాకుండా ఆవిడ షాక్‌లోకి వెళ్లిపోవడం ఆ తరువాత ఈ దుర్మరణం జరగడం చాలా విచారకరమైన విషయమని చెప్పి తెలియజేస్తున్నాను. అశోక్‌గారు తెలియజెప్పినట్లు మనము ఈ దౌర్జన్యాలకు అతీతంగా వ్యవహరించవలసిన అవసరం వచ్చిందని మనవిచేసుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు నా విచారాన్ని వ్యక్తం చేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ కె. మోహనరావు (పాతపట్నం):- అధ్యక్షా, టంకాల సరస్వతమ్మగారు చీపురుపల్లి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన శాసనసభ్యులు. ముఖ్యంగా వారి భర్తగారు అయినటువంటి టంకాల అక్కలనాయుడుగారు మాతోటి సమితి అధ్యక్షులుగా కూడా పని

చేశారు. ఆమె ఒక సామాన్యమైనటువంటి కుటుంబం నుంచి వచ్చి రాజకీయాలలో ప్రవేశించడం జరిగింది. మరి ఆ రోజు ఆమె హఠాత్తుగా మెదడులో ఉన్నటువంటి నరాలు చిట్లిన కారణంగా, నాకు వారి అబ్బాయి ఫోన్ చేశాక మరి వెంటనే నేను ఆమెను తోడ్కొని వెళ్ళి హాస్పిటల్లో జాయిన్ చేయడం జరిగింది. మరి కొద్ది రోజుల పాటు ఆమె కోలుకున్నట్లు కోలుకొని ఆమె చనిపోవడం జరిగింది. నా ముందు మాట్లాడిన మిత్రులు చెప్పినట్లు ఆమె చాలా హుందాగా సమస్యల పట్ల అవగాహన ప్రవర్తించినటువంటి వ్యక్తి. ఆమె లేని లోటు మా పార్టీకే గాక శాసనసభకు ఎంతో లోటని చెప్పి తమ ద్వారా వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ నేను శెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పి. అరుణమ్మ (గజపతినగరం):- అధ్యక్షా, టంకాల సరస్వతమ్మగారు అకాల మరణం పొందడం పట్ల చాలా విచారం వ్యక్తం చేస్తున్నాను. 1989లో ఆమె, నేను కూడా శాసనసభలో మొట్టమొదటిసారిగా అడుగుపెట్టడం జరిగింది. మరి పెద్ద ఆమెగా మాకు అన్ని రకాల సహాయసహకారాలు అందచేశారు. ఆమె చిన్న పిల్లలమైన మాతో ప్రతి విషయములో కూడా పాల్గొని అటు ప్లానింగ్ బోర్డులో కాని పార్టీ మీటింగ్లో కాని, శాసనసభ కార్యక్రమాలకు అటెండ్ అయి చాలా ఉత్సాహముగా, బాగా ఏక్టివ్గా తిరిగి మాకు ఎంతో సహాయ సహకారాన్ని అందించిన ఆమె మరణం పట్ల మా పార్టీ తరఫున సంతాపాన్ని ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- సరస్వతమ్మగారి మరణం పట్ల సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియబుచ్చి, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియ చేసిన దానిలో ఒక భాగస్తునిగా ఉండి వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటించాలని కోరుతున్నాను.

(సభ రెండు నిముషాలపాటు మౌనం పాటించింది)

## (2) ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు శ్రీ పాటి రాజంగారి మృతిపట్ల సంతాపము

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- "ఆంధ్రప్రదేశ శాసనసభ సభ్యులు శ్రీ పాటి రాజంగారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు."

అధ్యక్షా, పాటి రాజంగారు చిన్న వయస్సులోనే అకస్మాత్తుగా మరణించారు. 1942లో కరీంనగర్ జిల్లాలో గంభీరరావుపేటలో జన్మించారు. ఎమ్.ఏ., ఎల్ఎల్.ఎమ్. ఉస్మానియా యూనివర్సిటీలో చదివారు. కొంతకాలం ఉపాధ్యాయుడిగా, కొంత కాలం అడ్వకేట్గా, కొంత కాలం అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయములో ఆడిటర్గా పనిచేశారు. "అధ్యక్షులు - మంత్రిమండలి" అనే అంశంపై థీసిస్ ఎమ్.ఏ.లో వ్రాశారు. 1978,

1983, 1989 సంవత్సరాలలో శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. శ్రీ జనార్ధనరెడ్డిగారి మంత్రివర్గంలోను, ప్రస్తుత నా మంత్రివర్గంలోను పనిచేశారు. చాలా సన్నిహిత సంబంధం ఉన్న వాడు. రాజకీయాలలోకి వచ్చినప్పటి నుంచి చనిపోయేదాకా నాకు చాలా సన్నిహితుడిగా ఉండే వాడు, సౌముడు. ఏ పని అప్పచెప్పినా జాగ్రత్తగా చేస్తూ మంచి పేరు తెచ్చుకున్నాడు. మంత్రివర్గంలో ఎన్నడూ కాని తన పని తప్ప వేరే విషయాన్ని గురించి మాట్లాడే వాడు కాదు. తనకు అప్పజెప్పిన పనిని మాత్రం చాలా జాగ్రత్తగా మంచి పేరు సంపాదించుకొనేటట్లుగా చేసేవాడు. వారు పది కాలాల పాటు ఉంటే ఈ రాష్ట్రానికి ఎంతో బాగుండేది. ఒక సీనియర్ హరిజన నాయకుడిగా అందరికి మార్గదర్శకంగా ఉండేవాడు. ఈవేళ ఆయన లేడు. నిజంగా ఆయన లేని లోటు వ్యక్తిగతంగా నాకు, శాసనసభకు, రాష్ట్రానికి పెద్ద లోటనే భావం నాది. చాలా స్నేహితులు ఉన్న మనిషి. ఒక్క కరీంనగర్ జిల్లానే చూస్తే, కరీంనగర్ జిల్లా దాదాపు అక్కడికి వచ్చినట్లు ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా మంచి పేరు సంపాదించుకున్న వ్యక్తి. అదే కాకుండా, నిన్న ఉదయం ఆరు గంటలకు తెలిసింది నాకు. హాస్పిటల్‌కు వెళ్ళాక డాక్టర్స్ అంతా చేయవలసింది వారు చేశారు కాని ఆయనను రక్షించుకోలేకపోయారు. ఆ పిల్లల ఆర్తనాదాలు, భార్య ఆర్తనాదాలు వింటే
4.30 చాలా రోజులు మరచిపోలేము. ఒక అమ్మాయి నిన్నటినుంచి సరిగా స్పృహలో లేదు.
సా.. ఏమైనా ఒక మంచి స్నేహితుడినే, మంచి కాంగ్రెస్‌వాడినే, సౌమ్యుడినే, ఎప్పుడూ చిరునవ్వుతో పలకరించేవాడినే - అలాంటి వ్యక్తిని పోగొట్టుకొన్నందుకు ఈ సభకేకాక రాష్ట్రానికే తీరని లోటు. వారి కుటుంబానికి ఈ సభ, సానుభూతిని తెలియజేయడం మన విధి.

Sri K. Vidyadhara Rao (Chintalapudi):- Speaker Sir, the sudden demise of Sri Pati Rajam Garu was a rude shock to all the Members of the House who were present yesterday in the City and wherever they came to know about it. He was a person of noble ideas and simplicity. His virtues are reflected from the very fact that though he hailed from a simple and poor family he rose to the heights to capture the hearts of the people of his Constituency to be elected three times. That itself speaks volumes of his character and integrity. Speaker Sir, he was a Minister in both Sri N. Janardhana Reddy's Cabinet as well as the present Cabinet. He held portfolios of Medium Irrigation and Higher Education. However complicated the problem was or whenever we in the opposition used to raise complicated questions or supplementary questions, he used to answer with a smiling face, I think which many of us have to learn. Speaker Sir, he was also the Chairman of West Godavari District Planning Board for a short term. Most of

the Telugu Desam Members including me and my friend Mr. Rajgopal used to pose tough and complicated questions regularly and he used to answer with a smiling face. That smile used to solve most of the problems. His sad demise created a gap which cannot be filled up in the present day politics. Speaker Sir, I on my behalf and on behalf of my Telugu Desam Party convey our heartfelt condolences to his family and pray to God that his soul may rest in peace. Thank you, Sir.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మంత్రివర్గ సహచరులు, ఒక మంచి మిత్రుడైన పాటి రాజంగారి మరణంపట్ల ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానంతో మేము ఏకీభవిస్తున్నాము. రాజంగారు పిన్న వయస్సులోనే మనకు దూరం కావడం మన విషాదాన్ని మరీ పెంచుతోందనే మాట మనందరికీ తెలుసు. అధ్యక్షా, ఆయు:ప్రమాణం బాగా పెరిగిన ఈ రోజులలో 51 సంవత్సరాలకే వారు మరణించారు. అసలు మనిషికి అలాంటి రుగ్మత ఉందని ఎప్పుడూ మనకు కనిపించేదికాదు. ఇంత ప్రమాదభరితమైన రుగ్మత ఆయనలో ఉందని మనం ఊహించలేకపోతున్నాం. సన్నగావుండి చలాకీగా, చురుకుగా ఎప్పుడూ తిరుగుతుండేవారు. అలాంటి మనిషికి హఠాత్తుగా గుండెపోటు రావడం, హాస్పిటల్‌కు తీసుకువెళ్ళాక తిరిగి బయటకు వచ్చే అవకాశం లేకుండా విగతజీవులు కావడం జరిగింది. పుట్టిన ప్రతిఒక్కరూ మరణించకతప్పదు కాని ఇంత చిన్న వయసుతోనే మరణిస్తే వారి కుటుంబానికేకాదు, వారు ఏ పార్టీనుంచి అయితే ఇంతకాలంగా ప్రతినిధిగా వుంటూవచ్చారో ఆ కాంగ్రెస్ పార్టీకి, అట్లాగే ఆంధ్రప్రదేశ్ శాసనసభకు, ఆంధ్ర ప్రజానీకానికి కూడా తీరని వెలితి. మిత్రుడు చాలా చిన్నవాడు. హరిజన సంక్షేమంకోసం, రాష్ట్ర ప్రజల సంక్షేమంకోసం ఎప్పుడూ తపిస్తూ వుండేవారు. ఎప్పుడైనా, ఎక్కడైనా బలహీన వర్గాలవారిపై అకృత్యాలు జరిగితే తీవ్రమైన ఆవేదనకు గురిఅవుతూ వుండేవారు. అలాంటి మంచి మిత్రుడు మధ్యవయస్సులోనే పోవడం తీరని వెలితి అని మరొకసారి మనవిచేస్తూ, రాజంగారి కుటుంబ పరిస్థితి చూస్తే వారి పిల్లలు చిన్న పిల్లలు; వారి భార్య, పిల్లలూ ఈ దుంఖాన్ని దిగమింగి ధైర్యంతో మళ్ళీ మన మధ్య తిరగడానికి భగవంతుడు వారికి శక్తిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను. దివంగత స్నేహితుడి ఆత్మకు శాంతిని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ సెలవుతీసుకొంటున్నాను.

పంచాయతీరాజ్ శాఖామంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):- అధ్యక్షా, మిత్రుడు, తోటి మంత్రి, నిన్నటిదాకా చిరునవ్వుతో మన మధ్య గడిపిన సౌమ్యుడు పాటి రాజం ఈనాడు లేడని ఊహించాలన్నా బాధగా ఉందని మనవిచేయకతప్పదు. మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. ఉన్నత విద్యావంతుడు, పేద కుటుంబానికి చెందినవాడు, ఉన్నత విద్యాశాఖను ఎంతో

సమర్థవంతంగా నిర్వహిస్తున్నవాడు – ఇలా అనుకోని రీతిలో మరణిస్తాడని ఎవరూ ఊహించలేదు. ఆయనకు ఇలాంటి రుగ్మత ఉందని కూడా తెలియదు. నిన్న ఉదయం హాస్పిటల్‌కు వెళ్లిచూస్తే పేస్ మేకర్ ఉంది. శరీరంమీద రక్తపు మరకలు చూసి రక్తం ఎందుకు వచ్చిందని నేను అడిగితే పేస్ మేకర్ పెట్టామండి, ఇంతవరకేవుంది వారికి అన్నప్పుడుగాని తెలిసిరాలేదు వారికి ఆ రుగ్మత ఉందని. నాకు చాలా బాధ అనిపించింది. వారు ఎప్పుడూ నవ్వుతూ వుండేవారు. ఒక్కనాడు కూడా తనకు ఈ రుగ్మత ఉందనికాని, ఇంతకుముందు ఇలా బాధపడ్డట్టుగాగాని ఎవరికీ తెలియదు. ఇక వారు – ఇంతకుముందు మిత్రులు చెప్పినట్టుగా ఎప్పుడు, ఎక్కడ మాట్లాడినా, ఎంత ఉద్రిక్తమైన పరిస్థితులు వున్నా, ఆయనను రెచ్చగొట్టాలని చూసినా చిరునవ్వు తప్ప మరేమీ ఉండేది కాదు. ఆయన మూడు పర్యాయాలు నాతోపాటు శాసనసభ్యుడిగా ఉన్నాడు. ఎంతో అభిమానంతో అట్టడుగు వర్గాల అభివృద్ధిని కాంక్షించేవాడు. వారు ఎంతో పేద కుటుంబం నుంచి వచ్చారు. వారు కొంత కాలం పాటు అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేసినా ఆ పిల్లలను చూస్తే, ఆ ఇంటి పరిస్థితిని చూస్తే ఎంతో దయనీయంగా ఉండి నిజంగా రాజకీయాలలోకి వచ్చి ఎంతో అవస్థలపాలై ప్రజలకు సేవ చేయాలనేవారు అకస్మాత్తుగా చనిపోయినప్పుడు వారి కుటుంబానికి కలిగిన ఇలాంటి ఇక్కట్లను ఎదుర్కొనడానికి, వారు ఈ షాక్ నుంచి తేరుకొనడానికి భగవంతుడు తగు విధంగా ధైర్యాన్ని, శక్తియుక్తులనూ ప్రసాదించాలని ప్రార్థిస్తూ, ఆయన ఆత్మకు శాంతి కల్పించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– అధ్యక్షా, ఉన్నత విద్యామంత్రిగా వున్న పాటి రాజంగారి మృతిపట్ల ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. వారి కుటుంబానికి నా తరఫున, మా పార్టీ తరఫున ప్రగాఢమైన సంతాపాన్ని తెలియజేస్తున్నాను. నేను ఖమ్మం జిల్లాలో తిరుగుతున్న సందర్భంలో ఈ విషయాన్ని వార్తలలో చెప్పారని నా స్నేహితుడొకడు చెపితే వెంటనే బయలుదేరి వచ్చాను. వారి కుటుంబాన్ని పరామర్శించడానికి వారి ఇంటికి కూడా వెళ్లాను. ఉదయం కూడా మనందరం వారి దహన సంస్కార కార్యక్రమలతో పాల్గొన్నాం. ఆయనకు ఒక మంచి పోర్ట్‌ఫోలియో ఇస్తే దానిని
4.40 సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రయత్నంచేస్తూ వచ్చారు. అధ్యక్షా, యివాళ
సా. పదవుల్లోకి వస్తే చాలామంది ఎంతో దర్పంతో వుండేవారు. కాని, పాటిరాజంగారిని చూస్తే నవ్వుతూ మనందరిని పలకరించేవారు. ఏదైనా పని వుండి వెళితే ఆయన పరిధిలో అయితే నేను చేయగలుగుతాను అని చెప్పేవారు లేకపోతే ముఖ్యమంత్రిగారికి చెప్పుదామని, మీలాంటి వారిని కూడా చెప్పాలని అనేవారు. ఆయనతో చాలా సందర్భాలలో మాట్లాడే అవకాశం వచ్చింది. ఆయన ఏమీ అగౌరవంగా ఫీల్ అయ్యేవారు కాదు. పని మంచిది అయినప్పుడు ఎట్లాగైనా సాధించడానికి కావలసిన మార్గాలను అన్వేషించేవారు. అధ్యక్షా, యాదృచ్ఛికంగా అయినాసరె ఇవాళ ఒక సిట్టింగు మెంబరు సంతాప తీర్మానాన్ని పాసుచేయడానికి కూర్చున్నాము. నాకు చాలా బాధగా వున్నది. ఆయన కూడా ఇందులో – సభలో పాల్గొంటారని ఊహించాము. దురదృష్టవశాత్తూ ఇద్దరు సిట్టింగు మెంబర్ల తీర్మానం పాసు చేయవలసిన అవసరం వస్తుందని భావించలేదు. ఇప్పుడు, శ్రీ డి.కె. సమరసింహారెడ్డిగారు

సంతాపం తెలియచేయడమే కాకుండా – పిల్లలకు చదువు బాధ్యతలు కూడా యీ ప్రభుత్వం స్వీకరిస్తే మంచిది అనే అభిప్రాయం నాకు వున్నది. ఎందుకంటే, వారు చాలా చిన్న పిల్లలు. సెటిల్ కాలేదు. యీ చిన్న వయస్సులోనే ఆయన మనకు దూరం అవుతారని ఊహించలేదు. నా బాధను మరొక్కసారి వ్యక్తం చేస్తూ యీ కోరికను ప్రభుత్వం తరఫున మన్నించి వారి కుటుంబానికి విశ్వాసం కలిగించడానికి మనం ప్రయత్నం చేస్తే మంచిదనే అభిప్రాయం, సలహాను ఇస్తున్నాను. మరొకసారి నా ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబానికి తెలియచేస్తున్నాను. ధన్యవాదాలు.

హోంశాఖామంత్రి (శ్రీ ఎ. ధర్మారావు):– అధ్యక్షా, ఈ రోజు మనతోపాటు వుండవలసిన పాటిరాజంగారు నిన్నటి రోజున హఠాత్తుగా మరణించడం, నాకు ముందు చెప్పిన సభ్యులు చెప్పినట్లుగా, మన అందరికి కూడా అంతా ఒక షాకింగు న్యూస్‌గా వున్నది. రాజంగారు ఉన్నత విద్యతోపాటు, ఉన్నత సంస్కృతిని కూడా అలవరచుకున్నారు. వినయం, వినమ్రతఅనేది ఆయనకు అలంకారాలుగా కనిపించేవి. ఎప్పుడూ, దరహాస వదనంతో వుండేవారు తప్ప కోపతాపాలు, ఆవేశాలు కనిపించేవి కాదు. మా అందరికంటే మీకు (స్పీకరుగారినుద్దేశించి) ఇంకా బాగా సన్నిహితులు; బాగా తెలుసు. వారు పరిపాలనా దక్షులుగా కూడా మంచి పేరు తెచ్చుకున్నారు. మరి, నీతికి, నిజాయితీకి నిలబడి, పార్టీకి, ప్రజానీకానికి సేవ చేయాలనే తపన తాపత్రయం ఎంతో కనబరుస్తూ వచ్చారు. అటువంటి వ్యక్తి నడివయస్సులోనే హఠాత్మరణం చెందడం వారి కుటుంబానికి తీరని నష్టం; అంతేకాదు మరి ఆయన మరణం కాంగ్రెసు పార్టీకి, యీ సభకు, రాష్ట్రానికి కూడా ఎంతో నష్టమని నేను భావిస్తున్నాను. వారి ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి వెంకటేశ్వరరావు (మధిర).– అధ్యక్షా, యీ శాసనసభలో గౌరవ శాసన సభ్యుడు, ఉన్నత విద్యామంత్రిగారు అయిన పాటిరాజంగారు నిన్న ఆకస్మికంగా గుండె జబ్బుతో మరణించారనే వార్త ఖమ్మంలో మేము కలెక్టరు ఆఫీసులో మీటింగు జరుపుతున్న సందర్భంలో విన్నాము. అది మాకు ఒక షాక్‌లాగా తగిలింది. ఆయన మధ్య వయస్సులోనే ఇంత తొందరలోనే మరణిస్తారని ఏరకంగానూ ఊహించలేదు. ఆకస్మికంగా గుండెపోటు వచ్చిందని పత్రికల్లో చదవడం జరిగింది. అందరు గౌరవసభ్యులు చెప్పారు. పెద్దలు ధర్మారావుగారు ఉన్నత విద్య, వినయం, సంస్కృతి కలిగినటువంటి వ్యక్తి అని చెప్పిన మాట యధార్థం. ఆయనలో ఏ దర్పమూ, డాబూ కనిపించదు. ఏ సందర్భంలో అయినా, మంత్రిపదవిలో అయినా, ప్రశ్నోత్తరాల సమయంలో గాని ఏ సమయంలోగాని, ఆయనతోపని వుండి వెళితే ఆవేశకావేశాలకు లోను కాకుండా సౌమ్యంగా సమాధానం చెప్పేవారు – నవ్వుతూ వుండేవారు. నేను మళ్లీ అదే విషయాన్ని చెప్పను. కానీ, పుట్టిన ప్రతి ప్రాణి గిట్టడం సహజం. తాను ఏ పార్టీలో వున్నా, పార్టీలో లేకపోయినా తను బ్రతుకున్న కాలంలో తన కోసం కాకుండా, తన చుట్టూ వున్న సమాజానికి ఏమి చేశాడనేది

ప్రధానం. వాస్తవంగా కాంగ్రెసు పార్టీ మంచి కార్యకర్తను కోల్పోయింది. రాష్ట్రం కూడా ఒక మంచి పరిపాలనా దక్షున్ని కోల్పోయింది. మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా చాలా నష్టదాయకమైన విషయం. పెద్దలు, మిత్రులు చెప్పారు, శ్రీ డి.కె. సమరసింహా రెడ్డిగారు, నాగేశ్వరరావు చెప్పారు. ముఖ్యమంత్రిగారు వున్నారు. నిజంగా వారు చెప్పినట్లు వారి కుటుంబపరిస్థితులుంటే, వారిని ఆదుకోవడానికి ప్రయత్నం చేయడం మంచిదని మా అభిప్రాయం. వారి మరణానికి మా పార్టీ తరఫున, నా తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ, వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియచేస్తూ, యీ తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి (శ్రీమతి ఎం. లక్ష్మీదేవి):- అధ్యక్షా, పాటి రాజంగారు అకస్మాత్తుగా మరణించడం మన పార్టీకి కాకుండా రాష్ట్రానికి తీరని లోటు. మేము, మహిళలం అంతా ఉత్సాహంగా యీ సారా నిషేధంపై పెద్ద ఊరేగింపు జరుగు తుండగా యీ మరణవార్త విన్నాం. మంత్రివర్యులు శ్రీ శ్రీనివాసులు, మేమూ ఆ కార్య క్రమంలో పాల్గొన్నాం. అక్కడికి వచ్చిన వార్త ఏమిటంటే కొద్దిగ సీరియస్‌గా వున్నారని తెలిసింది. మూడు గంటలకు విశాఖపట్నం రాగానే మరణవార్త తెలిసి చాలా విచారించాము. వారు చాలా నిరాడంబర జీవి; సౌమ్యుడు; ఎప్పుడూ నవ్వుతూ మాట్లాడేటటువంటి వ్యక్తి ఎప్పుడు అయినా కోపం వచ్చేటటువంటి మాటలు మాట్లాడినా కోపంతో కూడా మాట్లాడే వారు కాదు. వారు ఉన్నటువంటి ఛాంబరు నాకు ఎలాట్ అయిన తరువాత స్వయంగా వారు నా ఆఫీసుకు వచ్చి యీ ఆఫీసు ఎంతో మంచిది చిన్నది అయినా నీవు ఏమీ బాధపడవద్దు; నేను చాలా కాలం వున్నాను అని చెప్పారు. ఏ కార్యక్రమం అయినా, విద్యాసంబంధంగా మాట్లాడాలనుకుంటె, వెంటనే మళ్ళీ ఫోన్ చేసి యిలాంటి సమస్య వున్నది దాని గురించి మనం ఏ విధంగా చేస్తామని ఆలోచించేటటువంటివారు. హరిజన సంక్షేమం కోసం ఏదైనా సమస్య వస్తే వెంటనే వారు స్వయంగా వచ్చి, చర్చించి పరిష్కారం చేయడానికి కృషి చేసే వ్యక్తి. ధైర్యం, ఎంతో ఉత్సాహంతో, కార్యదీక్షతో వున్న వ్యక్తి. వారు మన మధ్యలో లేరు; ఎంతో తీరని విచారాన్ని వెళిబుచ్చుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

4.50 సా.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, శ్రీ పాటిరాజంగారి మరణం అందరిని దు:ఖసాగరంలో ముంచివేసింది. శ్రీ పి. రాజం కరీంనగర్ జిల్లాకు చెందినప్పటికి నాకు 1972లో 'లా' కాలేజిలో వారితో పరిచయం అయింది. అప్పటి నుంచి వారు ఉన్నత విద్యాశాఖామాత్యులై కాకుండా, వారిలో ఉన్నటువంటి ఉన్నతమైన గుణగణాలను తప్పకుండా చెప్పకతప్పదు. 1972నాటి నుండి నాకు పరిచయం ఉన్నప్పటికీ, నాకు చాలా సన్నిహితుడిగా ఉన్నప్పటికీ, ఫలానా కులానికి చెందిన వ్యక్తి అని వారు నేరెళ్ల నియోజకవర్గంలో నామినేషన్ వేసినప్పుడు మాత్రమే తెలిసింది. కుల ప్రసక్తి కానీ, మరొక విధమైన ప్రసక్తి కానీ లేకుండా వారు ఎంతో అన్యోన్యంగా ఉండే వ్యక్తి. చాలా మంది అంటారు. హృద్రోగం

మానసిక, శారీరక వత్తిడి వల్ల వస్తుందనే అభిప్రాయం ఉంది. కానీ ఈనాడు పాటి రాజంగారు మానసికమైన, శారీరకమైన వత్తిడులను తట్టుకోగల వ్యక్తిగా, ఎప్పుడూ మందహాసాన్ని, ప్రేమను పంచిపెట్టే వ్యక్తిగా, వారు మరుపురాని వ్యక్తి అని చెప్పక తప్పదు. వారి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రిగారు చూశారు. అతి చిన్న వయస్సులో తండ్రిలేని వారుగా ఉన్న వారి పిల్లలను ముఖ్యమంత్రిగారు ఎట్లాగూ చూస్తారు. కానీ మీరు కూడా చొరవ తీసుకుని, కేవలం నివాళులర్పించడమే కాకుండా, అందరు శాసన సభ్యులను కూడగట్టుకుని వారి కుటుంబానికి సహాయపడే విధంగా తోడ్పడాలి. వారి కుటుంబ సభ్యులకు, చిన్నారి పిల్లలకు మా పార్టీ తరఫున సానుభూతిని తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. జగపతిరావు (కరీంనగర్):- అధ్యక్షా, శ్రీ పాటిరాజంగారు ఈ సభలో లేరు అంటే నమ్మశక్యంగా లేదు. నిన్న ఉదయం గం. 9.30 ప్రాంతంలో వారూ, నేనూ కలసి ఒక సభలో పాల్గొనవలసి ఉంది. "నేను రాత్రి గం. 3.30 కు లేచి స్నానం చేసి కారు తెప్పించుకుని కరీంనగర్‌కు రావడానికి సిద్ధమవుతాను" అన్న వ్యక్తి అనుకోకుండా హార్ట్ ఎటాక్ వచ్చి మృతి చెందడం జరిగింది. ఈ సభలో చెప్పుకోదగ్గ మంచి వ్యక్తి చనిపోయా డన్నది అందరమూ విశ్వసిస్తున్నాము. నిరాడంబరుడుగా, మంచి సంస్కారవంతుడిగా, రాజ కీయాలలో గ్రూపులకు అతీతంగా, ద్వేషాతీతంగా, కులాలకు అతీతంగా, రాజకీయాలలో మనుగడ కష్టకాలంగా ఉన్న తరుణంలో అందరికీ సన్నిహితుడిగా పేరు గాంచిన వ్యక్తి ఆయన. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, కాంగ్రెస్‌పార్టీ లెజిస్లేటర్‌గా, ముఖ్య కార్యనిర్వాహకుడిగా ఎన్నో బాధ్యతలు వారు నిర్వహించారు. జిల్లా పరిషత్ ఛైర్మన్గా, కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేశారు. కరీంనగర్ జిల్లాలో ఏ కార్యక్రమాని కయినా ఆయనను ముందు పెట్టేవారు. చైనాకు డెలిగేట్‌గా పోవడానికి ప్రధానమంత్రిగారు వీరిని అడిగితే తమ జిల్లాలో సి.ఎం. కార్యక్రమం ఉందనీ, వెళ్ళమంటే వెడతాను అని అన్నారు. ఇతర దేశాలలో జరిగే సభలలో బాధ్యతలు నిర్వహించడానికి ప్రధానమంత్రి వంటి వ్యక్తి ఆయనను ఎంపిక చేశారు. ఇంత చైతన్యవంతమైన వ్యక్తి, నిరాడంబరమైన వ్యక్తి, 50 సంవత్సరాల వయస్సులోనే కాలధర్మం చెందడం పర్సనల్‌గా లాస్. కరీంనగర్ జిల్లాకే నష్టం కాకుండా, ప్రజలందరికీ, రాష్ట్రానికి, ఈ సభకు కూడా ఎంతో నష్టం జరిగిందని నేను బాధతో నా విచారాన్ని వ్యక్తం చేస్తున్నాను. ముగ్గురు ఆడపిల్లలు, యుక్త వయస్సు వచ్చిన వారు, బాల్యంలో ఉన్న ఇద్దరు మగపిల్లలు ఎటువంటి ఆసరా లేకుండా ఉన్న విషయాన్ని అందరూ గుర్తించారు. అపోజిషన్ లీడర్స్ కూడా తప్పకుండా వారి కుటుంబానికి సహకరించాలని కోరారు. తప్పకుండా ప్రభుత్వం బాధ్యతవహించాలని ముఖ్యమంత్రిగారిని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియచేస్తూ, వారికి ఆత్మశాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. తప్పకుండా వారి కుటుంబానికి సహాయం చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):- అధ్యక్షా, శ్రీ పాటి రాజంగారి ఆకస్మిక మరణం మనందరినీ శోక సముద్రంలో ముంచేసింది. వారు హరిజనుడైన, మంచి ఉన్నత విద్యను నేర్చుకుని, దాంతోనే సరిపెట్టుకోకుండా ప్రభుత్వ ఉద్యోగంలో ఉపాధ్యాయుడిగా, ఎ.జి. ఆఫీసులో ఉద్యోగిగా, ఒక న్యాయవాదిగా ప్రజల సమస్యలలో నిమగ్నం అయి చాలా అనుభవం సంపాదించిన తరువాత చిన్న వయస్సులోనే రాజకీయాలలోకి వచ్చి, మూడుసార్లు ఒకే నియోజకవర్గం నుంచి ఎన్నికయి ఈ సభకు రావడం ఒక విశేషం. ఈ సభకు వచ్చిన తరువాత, అతని గుణగణాలను, తెలివితేటలను గమనించి, వారిని మంత్రివర్గంలోకి తీసు కున్నారు. మంత్రిగా ఎంతో చాకచక్యంగా అందరితో కలసి మెలసి, ఎవర్నీ కూడా బాధించ కుండా, అందరి సమస్యలను అర్థం చేసుకుని, రాష్ట్రం మేలు కోరి, ఎంతో సమర్థ వంతంగా తమకు అప్పగించిన ఉన్నత విద్యాశాఖను నిర్వహించారు అటువంటి వారు ఈ రోజు మనలను వదిలి వెళ్లడం, మనందరికే కాకుండా, హరిజన కమ్యూనిటీకే కాకుండా, రాష్ట్రానికే తీరని నష్టం. వారి మరణం పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియచేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

సాంఘిక సంక్షేమ శాఖామంత్రి (శ్రీ కోనేరు రంగారావు):- అధ్యక్షా, మన తోటి శాసనసభ్యులు, ఉన్నత విద్యాశాఖమంత్రిగారు శ్రీ పాటి రాజంగారు నేడు మనకు లేరు. వారు ఉన్నత విద్యావంతుడు, ఉన్నత విద్యాశాఖ మంత్రి మాత్రమే కాకుండా, ఆయనలో ప్రతి విషయంలోనూ ఉన్నతత్వం ఉంది. ఉన్నత వ్యక్తిత్వం ఉన్నత క్రమశిక్షణ, ఉన్నత మైన నీతి నిజాయితీ, ఉన్నతమైన ఆలోచనలు, చక్కటి భావాలు వారిలో ఉన్నాయనే విషయాన్ని నేను మీకు వేరే చెప్పనవసరం లేదు. వారు ఒక సామాన్యమైన హరిజన కుటుంబంలో జన్మించి, ఉన్నత విద్యావంతుడై, ఉద్యోగం చేసుకుంటూ, తీరా ఉన్నత ఉద్యోగావకాశాలు పొందే అవకాశం ఉన్నా, వ్యక్తిగత స్వార్థం, తన ప్రయోజనం కాకుండా, తనకున్న విద్యా, విజ్ఞానంతో, జన్మనిచ్చిన సమాజానికి సేవ చేయాలని చేస్తున్న ఉద్యోగాన్ని వదులుకుని, రాజకీయాలలోకి ప్రవేశించారు. రాజకీయాలలో ప్రత్యేక మైన వ్యక్తిత్వాన్ని కలిగిన మంచి హరిజన నాయకుడిగా, బడుగు వర్గాల శ్రేయోభిలాషిగా పేరు తెచ్చుకున్నారు. హరిజన వర్గాలకు ఆయన లేని లోటు చాలా ఉంది. నిజంగా ఒక మంచి హరిజన నాయకుడిని, మంచి పేరు గల ప్రజా సేవకుడిని మనం కోల్పోయాము.- అత్యంత ఆత్మీయులైన ఒక తమ్ముడిని మేము పోగొట్టుకున్నట్లుగా బాధపడుతున్నాము. దాదాపు 20 సంవత్సరాలుగా సన్నిహితమయిన సంబంధాలతో సహచరునిగా మాకు ఎంతో సన్నిహితమయిన మిత్రునిగా ఉన్న వారిని పోగొట్టుకున్నందుకు మేము ఎంతో బాధ పడు తున్నాము. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబా నికి నా హృదయపూర్వకమయిన సానుభూతిని తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

شری ابراھیم بن عبداللہ مسقطی :۔ جناب اسپیکر صاحب دنیا میں جو بھی آتا ہے وہ ایک دن جانیوالا ہوتا ہے۔ شری پی۔ راجیم کے اچانک انتقال پر ہمیں بہت ہی صدمہ ہوا ہے۔ وہ ایک اقلیتوں کے ہمدرد بالخصوص مسلمانوں سے ہمدردی رکھتے تھے۔ کبھی بھی ہم زیرو آور میں مسئلہ اٹھاتے تھے تو منسٹرس کہتے ہیں کہ ہم نوٹ کرلیتے ہیں۔ لیکن راجیم صاحب ہمارے مسائل پر جواب دیتے تھے۔ جب بھی ہم ان سے ملاقات کرتے تھے تو وہ ہمارے مسائل کو حل کرنیکا تیقن دیتے تھے۔ وہ کبھی بھی بڑی بات نہیں کرتے تھے۔ جب کبھی بھی ان سے ملاقات کرتے تھے وہ مدد کرنیکے لئے تیار رہتے تھے۔ وہ آج ہم لوگوں سے جدا ہوگئے ہیں جو بھی ان کے افراد خاندان ہیں ہماری ہمدردیاں ان کے ساتھ ہیں۔ ابھی مجھے معلوم ہوا کہ انھوں نے اپنے خاندان کیلئے کچھ نہیں رکھا۔ وہ ایک ایماندار اور سیدھی سادھی زندگی گذارے ہیں۔ وہ اپنے خاندان کیلئے نہیں بلکہ ملک کیلئے اپنے آپ کو وقف کردیئے تھے۔ یقیناً ہمارے ہمدردیاں ان کے ساتھ ہیں۔ ان کی نیکیاں ان کے اوصاف ہمیں یاد آتی رہینگی۔ شری پی۔ راجیم صاحب کے انتقال پر میں اور ہماری پارٹی ان کے افراد خاندان کے غم میں برابر کے شریک ہیں۔

శ్రీ మాతంగి నర్సయ్య (మేదారం):- అధ్యక్షా, మీకు తెలుసు. పాటి రాజం కరీంనగర్ జిల్లా నేరెళ్ల నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎం.ఎల్.ఏ.గా గెలిచి దళిత జాతిలోనే ఒక మహోన్నతమయిన నాయకుడిగా దళిత ప్రజల మనసులలో మరపురాని మనిషిగా నిలిచి నిన్నటి వరకు దళిత ప్రజలకు నేను ఉన్నాను, మీ కష్టాలలో పాలు పంచుకోవడానికి అని చెప్పిన వ్యక్తి ఈ రోజు లేకపోవడం చేత కరీంనగర్ జిల్లా దళిత ప్రజలందరూ, రాష్ట్ర దళిత ప్రజలందరూ ఆయన పోయిన ఈ విచారాన్ని, లోటును మర్చిపోలేకుండావున్నారు. పాటి రాజం మహోన్నతమయిన భావాలను గుణగణాలను శాసనసభ గౌరవ సీనియర్ శాసన సభ్యులు వర్ణిస్తూ, నిజంగా మేము ఈ హరిజన జాతిలో కూడా మాణిక్యం లాంటి వ్యక్తి కులపరంగానే కాకుండా ఏ కులంలోవున్నా ఈ సమాజానికి వెలుగునిచ్చేవాడు, గౌరవించబడేవాడిని భగవంతుడు మాకు లేకుండా చేసాడనే విచారం బాధ కలుగుతోంది. మీకు తెలుసు. అధ్యక్షా, మీకు నేను చెప్పేవాడిని కాదు. మళ్లీ మళ్లీ ఎన్నోసార్లు - పాటి రాజం యొక్క చిరునవ్వు, ఏ సమస్యనయినా చిరునవ్వుతో తప్ప ఎన్నడూ కోపంలేని మంచి వ్యక్తి ఈ రోజు మన మధ్య లేకుండా పోవడం చాలా విచారకరం. మీకు తెలుసు చాలా మంది సీనియర్ శాసనసభ్యులు చెప్పారు. హరిజనులుగా ఈ సమాజంలో కొంత వెనుకబడి ఉన్న మేము ఈ రోజు పాటి రాజం యొక్క కుటుంబం ఆయన ఎన్నో ఉన్నత పదవులను చేసినప్పటికి, ఉన్నత విద్యను అభ్యసించినప్పటికి ఉద్యోగం చేయకుండా ప్రజా సేవ కోసం ఈ రాష్ట్ర శ్రేయస్సు కోసం ఆయన తన సేవలను అందిస్తుంటే ఆయనను దేవుడు తన దగ్గరకు తీసుకువెళ్లిపోయాడు. వెళ్లి కాని ముగ్గురు ఆడపిల్లలు, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. మగపిల్లవాడిలో పెద్దవాడికి పూర్తిగా తెలివి ఉన్నట్లుగా కనిపించడం లేదు. వారంతా నిరాధారమయిన వ్యక్తులుగా మనం అంతా చూసాము. ఈ రాష్ట్రానికి సేవ చేస్తూ దళిత నాయకుడిగా పూర్తిగా కాంగ్రెసు పార్టీకే తన జీవితాన్ని అంకితం చేసి వెళ్లిపోతే

గార్యా పిల్లలూ పూర్తిగా నిరాధారం కాకుండా మన గౌరవ ముఖ్య మంత్రిగారు వారిని ఎలాగయినా ఆదుకోవాలని మీరు నిరాధారులు కాదు మీకు ఈ ప్రభుత్వం హరిజనులుగా తమ్ముళ్లను మేము పైకి తీసుకువస్తాము అని చెప్పాలి. ఎన్నో మంచి పనులు దళితుల కోసం చేస్తున్న ముఖ్యమంత్రిగారు ఈ కుటుంబం హరిజన జాతికి చెందింది కాబట్టి అది దృష్టిలో ఉంచుకుని వారికి తప్పక సహాయం చేయాలని ముందు ముందు వారి పురోభివృద్ధికి సహాయం చేయవలసిందిగా కోరుతూ ఆ పసి పిల్లలకు భర్తను పోగొట్టు కున్న ఆ తల్లికి మనం ధైర్యం కలుగజేయాలని ఆ భగవంతుని కోరుతూ శెలవు తీసు కుంటున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ).– అధ్యక్షా, పాటి రాజంగారు నాకు 15 సంవత్సరాలుగా మిత్రుడు మృదు భాషి మంచి మనిషి. ముఖ్యంగా మంచి స్నేహితుడు. శుక్రవారం రాత్రి నేను ఆయన ఒక పెళ్లిలో రెండు గంటలు గడిపాము. ఆ రాత్రి 11 గంటలకు పరిగి పర్యటన ఉందని నాతో సెలవు తీసుకుని వెళ్లారు. నాకు అకస్మాత్తుగా ఆయన మరణ వార్తను విని షాక్ అయింది. అంతే కాకుండా ఈ మధ్య కాలంలో మా ఇంటికి దగ్గరగా రావడం వల్ల ఆయన నాకు వాకింగ్‌లో మిత్రుడు అయ్యాడు ఆయన రేపటి నుంచి నాతో కలవడని బాధతో మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ తీర్మానాన్ని సమర్థిస్తూ వారికి వారి కుటుంబ సభ్యులకు వారి ఆత్మకు శాంతిని కలుగ జేయాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఆయన కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియజేస్తున్నాను

ప్రాథమిక, మాధ్యమిక విద్యాశాఖ మంత్రి (డాక్టర్ పి.వి. రంగారావు).– "జననం ఒక ఆశా కిరణం – మరణం మన అంతిమ చరణం." ఈ రోజు ఉదయం శ్మశాన వాటిక పాటి రాజం అంతిమ క్రియల వసతి వాటికగా మారింది. ముఖ్యమంత్రిగారు మంత్రులు శాసనసభ్యులు ప్రతిపక్షాల వారు అందరూ ఆ అంతిమ యాత్రలో విషణ్ణ వదనంతో విషాద హృదయంతో పాల్గొన్నారు. మృదుభాషణలో పాటి రాజం అతనికి అతనే సాటి. అక్కడ కూర్చున్నప్పుడు ఒక విచిత్రమయిన విషాదం అయిన వాతావరణంలో జీవితం ఎంత అశాశ్వతమో ఒక్క క్షణం ఆలోచిస్తే మరణం అనుక్షణం ఎలా పొంచి ఉంటుందో ఆ క్షణం అక్కడ ఉన్న వారి అందరికీ అదే ఆలోచన వచ్చింది అనిపించింది పాండవులు అరణ్యవాసం

5.10 చేస్తున్నప్పుడు ఒక సరస్సులో నీరు త్రాగడానికి వెళ్లారు ధర్మరాజు ఒకరి తరువాత

సా ఒకరిని మంచి నీరు తీసుకురమ్మని ఆ సరస్సు వద్దకు పంపారు. ఆ సరస్సులో వున్న యక్షుడు, మీరు నీరు తీసుకువెళ్లాలంటే ముందు నేను ఒక ప్రశ్న అడుగుతాను, దానికి సమాధానం చెబితే నీరు తీసుకువెళ్లడానికి అనుమతి ఇస్తాను అన్నాడు. కానీ దాహంతో అలమటిస్తున్న తమ్ముళ్లు నకులుడు, సహదేవుడు, అర్జునుడు, భీముడు, ఆతృతతో నీరు త్రాగబోయి స్పృహతప్పి పడిపోయారు. చివరకు ధర్మరాజు ఆ సరస్సు దగ్గరకు వస్తారు. అప్పుడు యక్షుడు ప్రపంచంలో అన్నిటికంటె విచిత్రమయినది ఏమిటని అడుగుతారు. దానికి సమాధానం చెబితే నీరు త్రాగడానికి అనుమతిస్తాను అంటారు. అందుకు ధర్మరాజు

సమాధానం చెబుతూ అన్నిటికంటే ఆశ్చర్యకరమైనది మనిషికి మరణం పొంచి వున్నసంగతి అతను ఎప్పుడు గుర్తు పట్టడు. తను శాశ్వితుడనుకుంటాడు. తనకంటే చిన్నవాడు చనిపోతే, అతనికి టైమ్ అయిపోయింది. అనారోగ్యంతో చనిపోయాడు అంటాడు. తనకంటే పెద్ద వారు చనిపోతే ఆయన చాలా పెద్దవాడు, అందుకోసం చనిపోయాడు అంటాడు. తను మాత్రం శాశ్వతం అనుకుంటాడు. అశాశ్వితం జీవితం అన్న సంగతి ధర్మరాజు యక్షుడికి చెబితే అప్పుడు ధర్మరాజు దాహం తీర్చడంతో బాటు మిగతా పాండవులందరు ప్రాణాలతో బైట పడతారు. ఈ జనన మరణాల విచిత్ర వలయం నుంచి బైట పడే మార్గాన్ని అన్వేషిం చడమే మనిషికి పరమార్థం అని నేను భావిస్తున్నాను. రాజంగారి కుటుంబానికి నా తరఫున ఒక నెల జీతాన్ని ముఖ్యమంత్రిగారికి పంపిస్తూ, ఆ కుటుంబానికి తగిన సహాయం చేస్తారని ఆకాంక్షిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ల) :- తెలంగాణా జిల్లాలో రాజకీయ చరిత్ర కలిగిన వ్యక్తి దళిత నాయకుడు, విజ్ఞానవంతుడిగా ఏ సమస్యను అయినా తన వంతు పరిష్కార మార్గంలో పయనం సాగించి ఒక మార్గం చెప్పే పాటి రాజంగారు మరణించడం చాలా దుర దృష్టకరం. రాష్ట్రంలోని ప్రజా సమస్యలను ఏ రాజకీయ పార్టీ అయినా తన దృష్టికి తీసుకువస్తే చక్కగా జవాబు చెప్పి ఆ సమస్యకు పరిష్కారమార్గాన్ని కనుగొనే వ్యక్తి పాటి రాజంగారు. వారు మొట్టమొదటిసారి మైనర్ ఇరిగేషన్ శాఖామాత్యులుగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పుడు పరీవాహక ప్రాంతాల రైతుల సమస్యల పట్ల, మెట్ట ప్రాంతాల రైతుల సమస్యల పట్ల నేను శాసనసభ్యుడిగా వారిని కలుసుకున్నప్పుడు వారు ఈ మెట్ట, పరి వాహక ప్రాంతాల రైతాంగం కోసం మైనర్ ఇరిగేషన్ శాఖ వలన ఒక శాస్త్రీయబద్ధమైన కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నాను అన్నారు. నా అభిప్రాయాలను కూడా తెలియజేయవలసిందిగా వారు కోరడం జరిగింది. తెలియజేయడం కాదు, ఉత్తరం వ్రాశాను అన్నాను. మైనర్ ఇరిగేషన్ శాఖ నిర్వహించే ఊట చెరువులు కానీ, రైతాంగ సమస్యల మీద శాశ్వత పరిష్కారం కావలసి వచ్చినప్పుడు అతను చేపట్టిన చర్యలను కూడా ఉత్తరం ద్వారా ఖచ్చితమైన జవాబు తెలియజేసిన మహత్తరమైన వ్యక్తి, మహా విలువలు కలిగిన మంత్రి పాటి రాజంగారు అని చెప్పకతప్పదు. అదే గాకుండా వారు విద్యాశాఖను చేపట్టినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో విశ్వవిద్యాలయాల యు.జి.సి.కి సంబంధించిన కేంద్రాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయవలసిందిగా నేను కోరగా, ఇంద్రారెడ్డిగారు, మీరు కూడా గతంలో విద్యాశాఖ మంత్రిగా పని చేయడం జరిగింది. యు.జి.సి.కి సంబంధించిన గ్రేడ్ లైన్స్ దక్షిణ భారత దేశంలోనే హైదరాబాద్‌లో యు.జి.సి. బ్రాంచిని ఏర్పాటు చేయడం కోసం ఉత్తర ప్రత్యుత్త రాలు జరుపుతున్నాం, నేను తప్పక సాధించి పెడతాను, తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో వున్నత విద్య కోసం నూతన విలువల ద్వారా విద్యా ప్రమాణాల ద్వారా యు.జి.సి. స్కేళ్లను మనం పొందడం కోసం విద్యాశాఖ మంత్రిగా నేను చొరవ చూపిస్తున్నాను అని అతను యు.జి.సి.కి వ్రాసిన ఉత్తరాలను కూడా ఆయన ఛాంబర్‌లో మాకు చూపించడం జరిగింది. ఏ సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్లినా సున్నితంగా పరిష్కరించి పరిష్కార మార్గాన్ని కనుగొనడంలో నిమగ్నమై, చిత్తశుద్ధితో పని చేసే పట్టుదల, దీక్ష కలిగిన

వ్యక్తిగా పాటి రాజంను మనం ఈ సందర్భంగా చెప్పుకోవలసిన అవసరం వున్నది. అలాంటి వ్యక్తి ఈ రోజు మనకు లేకుండా పోయారు. రాష్ట్రంలో ముఖ్యంగా తెలంగాణా జిల్లాలో దళితుల సమస్యలు పరిష్కరించే నాయకుడు మరణించడంతో తెలంగాణా జిల్లా దళితులకు తీరని లోటు. చివరి కార్యక్రమం రంగారెడ్డి జిల్లాలో వికారాబాద్ ప్రాంతంలో మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ వారు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఈ భారత దేశాన్ని పట్టి పీడిస్తున్న ప్రధానమైన సమస్య శరవేగంతో పెరుగుతున్న జనాభా అని వారు చెబుతూ వార్షిక ప్రణాళికల ద్వారా, పంచవర్ష ప్రణాళికల ద్వారా ప్రవేశపెడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు పలుచబడడానికి కూడా పెరుగుతున్న జనాభే అని వారు నిర్దిష్ట మైన సందేశం ఇచ్చారు. ప్రజా సంక్షేమ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లాలో మంత్రిగా విచ్చేసి గౌరవ శాసనసభ్యులు చంద్రశేఖర్‌గారికి, మాకందరికి ఆహ్వానాలు పంపి చక్కగా ఆ కార్యక్రమంలో పాలుపంచుకుని ఒక విశిష్ట వ్యక్తిత్వం కలిగిన రాజకీయనాయకుడుగా ఆ కార్యక్రమంలో సందేశం ఇచ్చి అందరి మన్ననలు పొందిన మహా వ్యక్తిగా పాటి రాజంగారిని ఈ సందర్భంగా తలచుకోవలసిన అవసరం ఎంతయినా వున్నది. అలాంటి వ్యక్తి ఈ రోజు అకాల మరణానికి గురి అయ్యారు. వారి కుటుంబానికి మాటల ద్వారా సంతాపం తెలియజేసినా ఆయన లేని లోటును ఎవ్వరు కూడా భర్తీ చేయలేము. చివరకు భారత దేశంలో రాజకీయ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం నామకరణం చేయడంలో కూడా తన వంతు పాత్రను నిర్వహించారు. అలాంటి విశిష్టమైన విద్యారంగంలో మహా వ్యక్తుల సేవలు అందించడంలో ఆయన ఒక మంత్రిగా, ఆయన రాష్ట్ర సమగ్రాభి వృద్ధి కొరకు చేసిన సేవలను కొనియాడుతూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పి. శమంతకమణి (సింగనమల) :- సోదరుడు పాటి రాజంగారు తన జీవిత కాలంలో మంచి పనులు చేయడం కూడా కష్టం కాదని నిరూపించారు. మృదుస్వభావి అయిన రాజంగారు నవ్వుతూ, నవ్వించే వారు. అందుకే ఆయన చనిపోయి రెండవ రోజు అయినప్పటికి ఆయన ముఖంలో చిరునవ్వు చెదరలేదు. ఆయన ఒక నిరుపేద దళిత కుటుంబంలో జన్మించినప్పటికి కష్టపడి వున్నత విద్యను అభ్యసించి వున్నత విద్యాశాఖను పొందడం గొప్ప విషయం. ఆయన పదవీ కాలంలో తాను ఈ పని చేయలేనని కాని, చేయను అని కాని సూటిగా చెప్పకుండా సున్నితంగా చెప్పి సహాయం చేయగలిగాడు. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఎన్నుకున్న కొన్ని మంచి ముత్యాలలో పాటి రాజంగారు ఒకరు అని నేను అనుకుంటున్నాను. ఈనాడు ఆ ముత్యం ఇక్కడ రాలిపోయినా దేవుడు వేసుకున్న ముత్యాల సరాలలో ఒకటిగా చేరిపోయారు. తల్లిదండ్రులు తాము చనిపోతే కొడుకు తలకొరివి పెడతాడని అనుకుంటారు కాని వృద్ధాప్యంలో వున్న తల్లిదండ్రులు తమ కొడుకుకు తాము తలకొరివి పెట్టవలసిన పరిస్థితి సంభవించిందని ఆ వృద్ధాప్యంలో వున్న తల్లిదండ్రులు ఏడుస్తూ వుంటే చూచిన ప్రతి ఒక్కరు కూడా కంటతడిపెట్టకుండా వుండ లేకపోయారు. హృదయ విదారకమైన ఆ పరిస్థితిని చూచినప్పుడు మన యొక్క జీవిత

కాలంలో ఏ విధంగా మనం మరణిస్తాం అనేది కూడా ప్రశ్నార్థకంగా మిగిలిపోతుంది. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, ఆ కుటుంబ సభ్యులకు, వృద్ధాప్యంలో వున్న వారి తల్లిదండ్రులకు మనోధైర్యం కలిగించాలని భగవంతుని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):— అధ్యక్షా, మరణం అనే దానికి హద్దులు, పద్దులు వుండవు. కులం, మతం, వయస్సు దేనినీ మరణం చూడదు. తన ప్రయాణం ఎటు పయనిస్తుందో కూడా ఒకప్పుడు తెలియదు. సాధారణంగా మరణం వృద్ధాప్యంలో రావలసివుంది. కాని మన పాటిరాజం విషయంలో చాల దారుణం జరిగింది. మా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్నప్పుడు ఆయన మీద కొన్ని విమర్శలు స్వపక్షం నుండే వచ్చాయి. దానికి కారణం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఆయన మా అందర్ని జాగ్రత్తగా చూడటమే. అందువల్ల ఆయన విమర్శలకు గురి కావలసి వచ్చింది. ఒక హరిజన ఉద్యోగి సాహసించి, హరిజన ప్రజా సేవకుడుగా ధైర్యసాహసాలతో ఉద్యోగాన్ని వదిలి, రాజకీయాల్లోకి రావడం అంటే కొంచెం కష్టమైన విషయమే. కాని ఇది భరోసా లేని ఉద్యోగం అధ్యక్షా. ఇక్కడ ఏ బాధ్యత వస్తుందో లేదో తెలియని పరిస్థితులలో, సేవాతత్పరత ఉద్దేశ్యంతో ఈ రాజకీయాల్లోకి ఆయన వచ్చారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. నిన్నటి వరకు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన ఒక శాఖ అమాత్యుని కుటుంబం ఈనాడు దిక్కులేని కుటుంబం అయింది. ఒక ఉద్యోగి మరణిస్తే, అతని లాస్ట్‌పేలో కొంత కాలుక్యులేట్ చేసి పెన్షన్ ఫిక్స్ చేస్తారు. ఇన్స్యూరెన్స్ వచ్చే అవకాశం వుంది. ప్రొవిడెంట్ ఫండ్ వచ్చే అవకాశం ఉంది. కాని అధ్యక్షా, ఇప్పటి రూల్సును బట్టి చూస్తే, ఆ కుటుంబానికి 1000 రూ.లు మాత్రమే దక్కుతుంది. ఆ చిన్న పిల్లలను చూస్తూ ఉంటే కంటికి నీరు రాని వ్యక్తి లేరు. ఇందాక నాగేశ్వరరావుగారు మాట్లాడిన దగ్గర నుండి ఇంచు మించు అందరు ముఖ్యమంత్రిగార్ని అర్థిస్తున్నారు — నిన్నటి వరకు ఉన్నత విద్యాశాఖామాత్యుల పిల్లలుగా ఉన్నవారు ఉన్నత విద్య కరువు కాకుండా చూడాలని కోరుతున్నాను. దీనిని అందరూ ఆమోదిస్తారు. ఎవరూ వ్యతిరేకించరు. ఆ దిక్కులేని సంసారాన్ని చూచి ముఖ్యమంత్రిగారు తప్పనిసరిగా స్పందించి, పిల్లలకు విద్యాలోటు కలగకుండా చూడాలని మీ ద్వారా కోరుతున్నాను. రాజంగారి ఆత్మకు శాంతి కలగాలని, ఆ కుటుంబాన్ని అందరూ ఆదుకోవాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

చిన్నతరహా నీటిపారుదల శాఖామంత్రి (శ్రీ పి. శంకరరావు):— అధ్యక్షా, స్వర్గీయ రాజం గురించి ఈ సభలో ఉన్న గౌరవసభ్యులందరికీ బాగా తెలుసు. అదే విధంగా కరీంనగర్ జిల్లా శాసనసభ్యులుగా మీకు కూడ బాగా సన్నిహితులు. మా పూర్వీకులు శ్రీ పాటి రాజంగారి నియోజకవర్గానికి సంబంధించిన వారు. పాటిరాజంగారు మూడు పర్యాయాలు, అంటే దాదాపు 15, 16 సంవత్సరాల నుండి ప్రజా జీవితంలో ఉంటూ, అసెంబ్లీలో ఒక మెంబర్‌గా ఉంటూ, హరిజనులకు సంబంధించిన వివిధ సమస్యలను, పీడిత ప్రజలకు సంబంధించిన ఎన్నో సమస్యలను ఈ సభలో వారు ప్రస్తావించి సభ దృష్టికి ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చి, వాటిని పరిష్కరించడంలో ఎంతో కృషి చేశారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్లోగన్ అయిన "ఎడ్యుకేట్, ఏజిటేట్ అండ్ ఆర్గనైజ్" అనే దానిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డిగారు ఆయనకు ఉన్నత విద్యాశాఖను అప్పగించారు. విద్య ద్వారానే ఏ వ్యక్తి అయిన పైకి వస్తారనే ఉద్దేశ్యంతో ఆ శాఖను వారికి అప్పజెప్పడం జరిగింది. ఈ శాఖను వారు ఎంతో పకడ్బందిగా నిర్వహించారు. హరిజనులు విద్య ద్వారానె పైకి రావాలని ప్రతి మీటింగ్‌లో వారు నొక్కి చెప్పేవారని ఈ సభా ముఖంగా తమరి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈనాడు మరి కుటుంబ సభ్యుల పరిస్థితి ఏ విధంగా ఉందో తెలుపుతూ ఎన్నో విషయాలను ఆయా పార్టీల నాయకులు వారి వారి అభిప్రాయాలను ఎక్స్‌పోజ్ చేస్తూ, వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా, నేను ముఖ్యమంత్రిగారితోబాటు గౌరవ సభ్యులందరికి మనవిచేసేదేమిటంటే, తమ యొక్క ఒక నెల జీతాన్ని వారి కుటుంబ సభ్యులకు అందచేయాలని కోరుతున్నాను. అదే విధంగా, నేను నా యొక్క ఒక నెల జీతాన్ని వారి కుటుంబ సభ్యులకు అందచేయగలనని మనవిచేస్తూ, వారి ఆత్మకు శాంతిని కలగచేయాలని భగవంతుని ప్రార్థిస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని బలపరుస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ మహమ్మద్ జాని (గుంటూరు-1).- అధ్యక్షా, మిత్రులు రాజంగారి ఆకస్మిక మరణవార్త మన అందర్నీ కూడ శోకసముద్రంలో ముంచివేసింది. నిన్న నేను ఖమ్మంలో ఒక సమావేశంలో పాల్గొంటున్నప్పుడు, సభా వేదిక మీద గౌరవసభ్యులు వనమా వెంకటేశ్వర రావుగారు వచ్చి ఈ మరణ వార్త గురించి చెప్పినప్పుడు, నమ్మడానికి నా హృదయం ఒప్పుకోలేదు. వేదిక దిగి వచ్చి, మరల హైదరాబాద్‌కు ఫోన్ చేసి, ఆ విషయాన్ని నిర్ధారణ చేసుకోవలసిన పరిస్థితి వచ్చింది. పాటిరాజంగారు లేకుండా ఈనాడు ఈ అసెంబ్లీ సమావేశాన్ని జరుపుకొంటామనే మాట మనం అనుకోలేదు. ఏది ఏమైనా సమాజంలోని ఒక అట్టడుగు వర్గంలో జనించి, ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత విద్యాశాఖామంత్రిగా పదవి చేపట్టి, వెనుకబాటు తనాన్ని పోగొట్టుకోవాలంటే ఉన్నత విద్య ఒక్కటే మార్గమని ఆయన చెప్పుతూ, ఆయన ఒక మార్గదర్శకుడుగా అయ్యాడని చెప్పడానికి నేను సాహసిస్తున్నాను. ఉన్నత విద్యతోబాటు ఉన్నత విలువలు, ఆలోచనలు, విధానాలు కల్గిన వ్యక్తి ఆయన. సమాజంలోని దళిత వర్గాలకు మేలు చేయడం కోసమే వారు తన జీవితాన్ని ధారపోశారు అని చెప్పడానికి నేను సాహసిస్తున్నాను. ఈ సందర్భంగా వారి కుటుంబానికి సంపూర్ణ సానుభూతి తెలియ జేస్తూ, భగవంతుడు ఆయన ఆత్మకు శాంతిని చేకూర్చవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

శ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం):- గౌరవనీయులు పాటి రాజంగారు మా జిల్లాకు చెందినవారు, వారితో నాకు దాదాపు 20 సంవత్సరాల నుండి పరిచయం ఉన్నది. వారు ఈ రోజు ఇక్కడ లేకపోవడం చాల విచారకరమైన విషయం. రెండు రోజుల క్రితం వారు తమ నియోజకవర్గంలో కొన్ని కార్యక్రమాలు పెట్టి, మమ్మలందర్నీ పిలవడం జరిగింది. శాసనసభకు కలిసి వెళదామని కూడ వారు మాతో చెప్పడం జరిగింది. కాని వారి మరణవార్త వినవలసిన పరిస్థితి ఏర్పడటం చాల విచారకరమైన విషయం. కరీంనగర్‌జిల్లాలోని

దళిత వర్గాలకు సంబంధించి ఆయన మహానాయకుడు, గొప్ప నాయకుడు. ఎవరికి కూడ కష్టం కలిగించేవాడు కాదు. ఎప్పుడు చిరునవ్వుతో పలకరించేవాడు. మంచి స్నేహితుని కోల్పోయామనే బాధను నేను వ్యక్తం చేస్తున్నాను. రాజం కుటుంబ సభ్యుల పరిస్థితి గురించి చాల మంది చెప్పినా, కరీంనగర్ జిల్లాకు సంబంధించిన శాసనసభ్యులకు వారి విషయం తెలియనటువంటిది కాదు. ముఖ్యమంత్రిగారు కూడ తమ కళ్లారా ఆ కుటుంబ పరిస్థితి చూశారు. ఆయనకు ముగ్గురు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లలు ఉన్నారు. వారికి సంబంధించిన వ్యక్తులు ఇప్పుడు ఇక్కడ ఎవరూ లేరు. కాబట్టి ముఖ్యమంత్రిగారు సానుభూతితో వారి కుటుంబ ఆర్థిక సహాయం కొరకు పరిశీలించవలసిందిగా నేను సవినయంగా మనవి చేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బల పరుస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సాపూర్):- అధ్యక్షా, స్వర్గీయ మాన్యశ్రీ పాటి రాజంగారి అకాల మరణం మమ్ములను తీవ్రంగా కలవరపరచింది. ఎంతో చక్కటి ఉన్నత భావాలు గల శ్రీ రాజంగారు కొంత కాలం మా పశ్చిమ గోదావరి ఇన్‌ఛార్జి మంత్రిగా వ్యవహరించి అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు మా నియోజకవర్గంలో చేపట్టినప్పుడు ఆయన వాటిలో పాలు పంచుకోవడం జరిగింది. ముఖ్యంగా ప్రజా సమస్యలతో శాసన సభ్యులు వారి వద్దకు వచ్చినప్పుడు ఆ శాసనసభ్యులు ఏ పార్టీ వారనేది చూడకుండా, తీసుకువచ్చిన సమస్య యొక్క ఇంపార్టెన్సును గుర్తించి పార్టీ వ్యత్యాసాలు లేకుండా అందరికి ప్రాధాన్యతనిచ్చి, మా ప్రాంత అభివృద్ధికి ఎంతో సహకరించినవారు శ్రీ రాజంగారు వారి అకాల మరణానికి నేను చింతిస్తూ, వారి పవిత్రమైన మనస్సుకు భగవంతుడు శాంతి నివ్వాలని, వారి కుటుంబానికి నా తీవ్రమైన సానుభూతిని తెలియచేసుకుంటున్నాను. 5.30 సా.

శ్రీ ఎం. నర్సింహులు (ఆలేరు):- అధ్యక్షా, సోదరుడు రాజంగారు ఈ రోజు మనలో లేకపోవడం చాలా బాధాకరమైన విషయం. నా నియోజకవర్గంలో వున్న నేను ఈ విషయం తెలిసి ఎంతో బాధపడటం జరిగింది. ఉదయం అక్కడకు వెళ్ళి చూసినప్పుడు కుటుంబ సభ్యుల బాధ నిజంగా మనం చూడలేనిదిగా కనిపించింది. ఇది చాలా దురదృష్ట కరం. రాజకీయాలలో రాష్ట్రంలో ఒక ఎదిగిన హరిజన నాయకులుగా దళితవర్గాలకు ఎంతో సేవ చేసిన వ్యక్తి ఆయన. అంతేకాకుండా, మరి ఈనాడు అన్యాయం జరిగినట్లు నేను భావిస్తున్నాను. ఒక్క విషయం నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఇప్పటి ముఖ్యమంత్రిగారు క్యాబినెట్ ఫారం చేసినప్పుడు ఒక అనౌన్సుమెంటు యిచ్చారు. చనిపోయిన రాజంగారి మనసులో వున్న ఆలోచనను వారి తరఫున వారి ప్రతినిధులుగా ... వారు మాలో ఉన్నారు. ముఖ్యంగా క్యాబినెట్ ఫారమ్ అయినప్పుడు డిప్యూటీ సి.ఎం. పదవి హరిజనులకు యిస్తామని, నెల రోజులలో యిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ***

*** Expunged as ordered by the chair.

(అంతరాయం)

(గౌరవ సభ్యులు శ్రీ కోనేరు రంగారావు, శ్రీ మాతంగా నర్సయ్య, శ్రీ టి. జీవన్‌రెడ్డి ఒక్కసారిగా మాట్లాడటానికి ప్రయత్నించారు)

శ్రీ ఎం. నరసింహులు:- ***

మిస్టర్ స్పీకర్:- ఇది రికార్డులోనికి పోదు. ఇతర విషయాలు మాట్లాడితే ఎట్లా? అది మంచిది కాదు. సానుభూతి అనేది కూడా వినకపోతే ఎట్లా?

(అంతరాయం)

కండోలెన్స్‌లో కూడా మీరు యిట్లా చేస్తే వారి కుటుంబానికి మీరు సానుభూతి ఎట్లా చెప్పేది?

విద్యుత్ శాఖామంత్రి (శ్రీ ఎస్. చంద్రశేఖర్):- అధ్యక్షా, మనందరకూ తెలుసు. అందరినీ నవ్వుతూ నవ్వించే వ్యక్తి శ్రీ పాటి రాజంగారు ఈ రోజు లేకపోవడం చాలా విచార కరం. సభ్యులంతా చెప్పారు, వారు మంచి మిత్రులు. వారి లేని లోటు, ముఖ్యంగా దళిత వర్గాల తీరని లోటు. వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపం తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఎవ్వరూ రెండు నిమిషాల కంటె ఎక్కువ మాట్లాడకూడదని చెప్పాను. ఎవర్కైనా సబ్జెక్టు కాని విషయాలు మాట్లాడితే అది రికార్డులోకి పోదు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- ఇది సానుభూతి తీర్మానం. దీని గురించి మాట్లాడితే బాగుంటుంది. దీని పరిస్థితి తెలుసుకుని మాట్లాడితే బాగుంటుంది. రాజకీయంగా మాట్లాడితే చాలా వుంటుంది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- ఫ్లోర్ లీడర్ రిజల్యూషన్ మూవ్ చేస్తారు, తర్వాత దానిని సెకండ్ చేస్తారు ***

మిస్టర్ స్పీకర్:- మీరు యిలా మాట్లాడతారని తెలియదు. ఇది రికార్డులోకి పోదు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):- ఉన్నత విద్యకొరకు శ్రమించిన అత్యంత ఆత్మీయులు రాజంగారు లేకపోవడం దురదృష్టకరం. నిన్నటిరోజు ఉదయం జగిత్యాలలో ఒక సమావేశంలో వున్నపుడు శ్రీ రాజంగారిని హృద్రోగంతో హాస్పిటల్‌లో జాయిన్ చేశారని చెబితే వారికి హృద్రోగం ఏమిటని ఆశ్చర్యం కలిగింది. అర్ధగంటలోపున వారు మనకు <u>దూరం అయిపోయారని తెలిసి నమ్మలేకపోయాను. రాజకీయాలకు, వర్గాలకు అతీతంగా,</u>

*** Expunged as ordered by the chair.

శాంతిగా, ఎప్పుడూ చిరునవ్వుతో, మనందరినీ కలుపుకుపోయే ప్రయత్నం చేసిన మన నాయకుడు రాజంగారు లేకపోవడం నిజంగా విచారకరమైన విషయం. దళితుల ఉద్ధరణకు పాటుబడిన రాజంగారు కరీంనగరులోనే కాక, ఆంధ్రరాష్ట్రంలో ఉన్నత విద్యను బహుళార్థకంగా అందరికి అందుబాటులోకి తీసుకురావడానికి సేవ చేసిన విషయం తెలిసిందే. ఈనాడు వారు లేకపోవడం కేవలం కాంగ్రెసు పార్టీకే కాకుండా, కరీంనగరు జిల్లాకు, యావత్తు ఆంధ్రరాష్ట్రానికే లోటుగా భావించవలసివస్తుంది. హరిజనుల సేవ గురించి ప్రత్యేకించి చెప్పడం అంటే, మొదటి నుంచి కాంగ్రెసు పార్టీ హరిజనులకు ప్రత్యేకంగా ఎంతో చేసింది. పదవులు కల్పించడం గురించి చెప్పాలంటే సంజీవయ్యగారిని తీసుకువచ్చి ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాంగ్రెసు పార్టీకి వుందని గుర్తు చేస్తూ, దళితుల ఉద్ధరణకు కాంగ్రెసు పార్టీ కట్టుబడి వుంటుందని మనవిచేస్తూ రాజంగారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు 5·40
చెప్పడం జరిగింది. వారి కుటుంబం దీనావస్థలో ఉన్నారని తెలిసింది. 1979లో, 1983, సా·
1989లో ఆయన మూడుసార్లు శాసనసభకు ఎన్నికయినారు. అందరి సేవే లక్ష్యంగా పెట్టుకుని కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేశారు. వారి కుటుంబాన్ని ఆదుకోడానికి ఏ విధంగా చేస్తే బాగుంటుందన్నది అన్నీ తెలిసినవారు ముఖ్యమంత్రిగారు కనుక వారికి ప్రత్యేకంగా చెప్పకుండా, వారి కుటుంబాన్ని ఆదుకోడానికి తగు నిర్ణయం తీసుకోవాలని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. ముకుందరెడ్డి (పెద్దపల్లి) :- అధ్యక్షా, నాకు మంచి మిత్రుడు, కీర్తిశేషులు పాటిరాజంగారు. వారు ఈ రోజున మన మధ్య లేకపోవడం భరించరాని నిజంగా నేను గుర్తిస్తున్నాను. కరీంనగర్‌జిల్లాలో నేరెళ్ల నియోజకవర్గం నుంచి మూడుసార్లు అక్కడ ప్రజల ఆదరాభిమానాలను దోచుకుని, శాసనసభకు ఎన్నికయి, జిల్లా అభివృద్ధితో పాటు, రాష్ట్రాభివృద్ధికి అంకితం అయిన మిత్రుడు రాజంగారు. శాసనసభలో అనేక కమిటీలలోను, పార్టీలో చాలా పదవులను చేపట్టి, ఉన్నత విద్యాశాఖమంత్రిగా ఉండి, వారు మృతి చెందడం ఎంతో దురదృష్టం. అతి చిన్న వయస్సులో పీడిత వర్గాలకు చెందిన వ్యక్తిగా వారు ఉపాధ్యాయుడిగా ఉండి, రాజకీయాలలోకి వచ్చి, ఎన్నో పదవులు చేపట్టి, ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులను చేపట్టగలరని ఆశిస్తున్న సమయంలో ఈ విధంగా జరగడం దురదృష్టకరం. 1982లో ఒకసారి హార్ట్‌ఎటాక్ వస్తే నేను మూడుసార్లు కలిశాను. ఒక నెల వారు హాస్పటల్‌లో ఉన్నారు. 1991లో హాస్పటల్‌లో చెకప్‌కు అడ్మిట్ కావడం జరిగింది. హార్ట్ ఎటాక్ ఉందన్నది తరువాతనే తెలిసింది. ఎప్పుడూ చెప్పలేదు. విదేశాలకు వెళ్లి చికిత్స చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ కూడా దానిని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చెయ్యకపోవడం దురదృష్టకరం. ఉన్నత పదవిలో ఉండి కూడా, ఎంతో విషాద పరిస్థితిలో, దయనీయ పరిస్థితిలో కుటుంబాన్ని వదిలిపెట్టి వెళ్లిన పరిస్థితిలో మిగతా శాసనసభ్యులు విజ్ఞప్తి చేసిన విధంగా కరీంనగర్ జిల్లాకు చెందిన శాసనసభ్యుడిగా మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. వారి కుటుంబాన్ని ఆదుకోడానికి ముందుకు రావాలి, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. సాయిరెడ్డి (హుజూరాబాద్):- అధ్యక్షా, వారితో నాకు 25 సంవత్సరాల పరిచయం. ఎ.జి. ఆఫీసులో నేను చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి, రిజర్వ్ బ్యాంకులో చేరాను. నేను విడిచిపెట్టిన ఉద్యోగంలో వారు చేరారు. 1977లో ఓల్డ్ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో మేరూ ఉండేవారు. పి.వి. నరసింహారావుగారు మొట్టమొదటి సారిగా హనుమకొండ నియోజకవర్గం నుంచి ఎంపిక చెయ్యబడడానికి వచ్చారు. వారితో రాజంగారు ఎం.పి.గా తనకు అవకాశం ఇవ్వమని అంటే పి.వి. నరసింహారావుగారు "నేనే పార్లమెంటు సభ్యుడిగా మొట్టమొదటిసారి వచ్చాను, నీకు ఇప్పుడే ఎందుకు? వచ్చే సంవత్సరం అసెంబ్లీకి చూద్దాము" అన్నారు. అట్లాగే అవకాశం ఇచ్చారు. ఉద్యోగానికి రాజీనామా చేసి అంచెలంచెలుగా పి.సి.సి.లోకి వచ్చి, లైబ్రరీ కమిటీ ఛైర్మన్‌గా, చాలా పదవులను, తనకు ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా, నిజాయితీగా నిర్వహించిన వ్యక్తి. గౌరవ సభ్యులు చెప్పినట్లు చాలా దయనీయమైన పరిస్థితులలో కుటుంబ సభ్యులను వదిలి, చని పోయారు. ఎప్పుడు కలసి ఉండేవారం. నిన్ననే ఎవరమూ లేము. మేము నియోజక వర్గాలలో ఉన్నాము. మీరు పర్యటనలో ఉన్నారు. వారి చితికి నిప్పంటించినా ఇంకా నమ్మశక్యం కాకుండా ఉంది. ఇది భరించరాని విషయంగా ఉంది. అందరూ కోరినట్లు, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. గత 30వ తేదీన మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రిగారు డాక్టర్ పి. శంకరరావుగారు, మీరు, నేను రాజంగారి నియోజకవర్గంలో నక్కవాగు ప్రాజెక్టుకు శంఖుస్థాపన కోసం వెళ్లాము. అక్కడి రైతులు ఆ ప్రాజెక్టుకు పాటి రాజంగారు పేరు పెట్టాలని కోరారు. దానిని పరిశీలించి, వారి పేరు పెట్టాలని కోరుతున్నాను వేకెంట్ లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలన్నది వారి కోరిక. కోర్టు ఇబ్బందులున్నాయి. వారి కోరికకు అనుగుణంగా ఆ పోస్టులను భర్తీ చేయ్యాలని కోరుతున్నాను. ఇంటర్ బోర్డు రిజల్ట్సు లీక్ అయినప్పుడు వారు చాలా బాధ పడ్డారు. వారున్న ఇంటి గృహప్రవేశం సమయం అది. ఎంతో బాధ పడ్డారు. లీకేజెస్ జరగకుండా చూడడానికి వారు చాలా ప్రయత్నాలు చేస్తామని గత అసెంబ్లీలో మాట ఇచ్చారు. అవన్నీ నెరవేర్చిన నాడు వారి ఆత్మకు శాంతి కలుగుతుంది.

(బెల్)

అధ్యక్షా, నాకు వారితో 25 సంవత్సరాల పరిచయం. నిన్నంతా నిద్ర లేకుండా గడిపాము. వారి పట్ల సానుభూతిని తెలపడానికి కూడా లిమిట్ ఎందుకు? సారీ సర్. ముఖ్యమంత్రిగారి తీర్మానాన్ని బలపరుస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- రైలు ప్రయాణంలో దిగేవారు దిగుతారు. ఎక్కే వారు ఎక్కు తుంటారు. ఇది మానవ దృక్పథం.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):- అధ్యక్షా, శ్రీ పాటి రాజంగారు, నేను ప్రక్క ప్రక్క నియోజకవర్గాలలో ఉన్న వారం. కరీంనగర్ జిల్లాలో అనేక కార్యక్రమాలలో

పాల్గొన్నాము. చనిపోయిన తరువాత, చాలా ఎక్కువగా, చాలా గంభీరంగా మాట్లాడుతారు. నేను ఒకటి, రెండు విషయాలు మాత్రం మనవిచేస్తాను. కరీంనగర్ జిల్లాలో వరద కాలువ ఎలైన్‌మెంట్ ఏ వైపు చెయ్యాలనే విషయంలో కరీంనగర్ మెట్ట ప్రాంతాలలో 22 మండలా లలో ఉన్న రైతాంగం త్రాగే నీటి కోసం, సాగునీటి కోసం అవస్థలు పడుతూ ఉద్యమానికి పూనుకున్నారు. ఈ వరద నీటి కాలువకు జూన్ 30న ప్రధాన మంత్రిగారు శంఖుస్థాపన చేసిన రోజు ఉన్నట్లు కాకుండా, కరీంనగర్ జిల్లా మెట్ట ప్రాంతాల గుండా పోవాలని ఆందోళన చేస్తున్న సమయంలో రైతులు ఆయనను కలిస్తే, వారు వాగ్దానం చేశారు. "నేను తప్పకుండా ఈ వరద నీటి కాలువను రీసర్వే చేయిస్తాను, అందుకు కృషి చేస్తాను" అన్నారు. ఈ విషయం మంత్రివర్గంలో చర్చించారు. మళ్ళీ రాజంగారిని కలిస్తే — అప్పుడు మీరూ ఉన్నారు — ఎలైన్‌మెంట్ మార్చడమే నా ఉద్దేశం అన్నారు. వారికి నివాళులు అర్పించడం, వారి కుటుంబానికి డబ్బు ఇవ్వడమే కాకుండా, వారి ఆలోచనను ఆచరణలో పెట్టిన నాడే ఆ మహా నాయకుడికి మనం నిజంగా నివాళులు అర్పించడం అవు తుంది. అందువల్ల ఆ పరిస్థితులలో ముఖ్యమంత్రిగారు ఈ వరద నీటి పారుదల కాలువను 5.50
తిరిగి రీ-అలైన్‌మెంట్ చేసేందుకు పూనుకోవలసిందిగా కోరుతున్నాను. అలా పూనుకొని సా.
ఆయన తలపెట్టిన పని పూర్తి చేసిననాడే దివంగత పాటి రాజంగారి ఆత్మకు శాంతి కలుగు తుందని అనుకుంటున్నాను. ఈ విషయమై ముఖ్యమంత్రిగారికి అనేకమైన అర్జీలు కూడా ఇచ్చారు. వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియచేస్తూ, రాజంగారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

ప్రజా పౌరసంబంధాలు ఉపాధి కల్పన శాఖామంత్రి (శ్రీ డి. శ్రీనివాస్):- అధ్యక్షా, న్యాయంగా మాట్లాడితే, పాటి రాజంగారితో ఈ హౌస్‌లో ఇక్కడ ఉన్న అందరికీ ఉన్న సంబంధం కంటె నాకు చాలా సన్నిహిత సంబంధం ఉంది. ఇక్కడ మాట్లాడుతున్న వారందరి ధోరణి చూస్తుంటే, ప్రతి ఒక్కరు రాజంగారి గురించి మాట్లాడాలని అను కుంటున్నారు. హౌస్‌లో ఉన్న అందరికీ ఆయన పట్ల ఎంతో సానుభూతి ఉంది అనే విషయం స్పష్టమవుతోంది. ఆయనకూ నాకూ ఎటువంటి సంబంధం ఉండేదంటే, ఆయన ఎ.జి. ఆఫీసులో ఉద్యోగం చేసే రోజులలో నేను రిజర్వు బ్యాంకులో ఉద్యోగం చేసే వాడిని. మేము తరచుగా గోపీ హోటల్‌లో భోజన సమయంలో కలుసుకునేవాళ్ళం. నేను అంటూ ఉండేవాడిని, నువ్వు ఎంతో గొప్ప చదువు ఉన్నవాడివి, రాజకీయాలలో నీకు గొప్ప అవకాశం దొరుకుతుంది, మాకు అవకాశాలు దొరుకుతాయో, లేదో నమ్మకం లేదు కాబట్టి నువ్వు రాజకీయాలలో చేరు అని అంటూ ఉండేవాడిని. 1978 లో ఉద్యోగానికి రాజీనామా చేయమని ప్రోత్సహించిన వారిలో నేను మొదటి వాడిని. ఆయన నాకు అంత సన్నిహితుడు. ఎంతో ఆనందంగా ఇద్దరము కలిసి మెలిసి ఉండవచ్చని ఒకే చోట మేము ఇల్లు కట్టుకుని ఉన్న సమయంలో, నిన్న ఆయన మరణ వార్త గురించి తెలిసినప్పుడు నాకు చాలా బాధ కలిగింది. ఆయనలో ఉండే ఒకటి రెండు మంచి గుణాలను గురించి చెప్పి, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తాను. ఆయనలో ఉండే గొప్ప గుణం ఏమిటంటే,

ఆయన అసలు కోపం ఎరుగడు. చాలా మంది నాయకులు తమ గురించి గొప్పలు చెప్పు కుంటున్నట్లుగా కాక, ఆయన బలహీనవర్గాలలో అంత ఎదిగినప్పటికీ కూడా, డంబాచారం లేకుండా బలహీన వర్గాల వారికి ఏ విధంగా సహాయం చేయాలి అని ఆలోచించేవాడు. అంత గొప్ప మనిషిని పోగొట్టుకోవడం చాలా దురదృష్టకరం. వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా సంతాపాన్ని తెలియజేస్తూ, ముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను.

గృహనిర్మాణ శాఖామంత్రి (శ్రీ పి. పెంచలయ్య):- అధ్యక్షా, సోదర సహచరుడు శ్రీ పాటిరాజం ఈనాడు లేడు అని నేను వ్యక్తిగతంగా నమ్మలేకపోతున్నాను. ఎందుకంటే, గత మూడు సంవత్సరాల నుంచి మా కుటుంబాలు ఒకేచోట ఉన్నాయి. కుటుంబ స్నేహితులం, కలిసి మెలసి ఉన్నాము. అయన మట్టిలో మాణిక్యం వంటివాడు. ఆయన అప్పుడప్పుడు చెబుతుండేవాడు. "ఈ కులాలు, మతాల గురించి అనవసరంగా గొడవలు రేగుతున్నాయి, వాటి గురించి మనం చేయవలసిన దాని గురించి ప్రయత్నించాలి" అని ఆయన ప్రత్యేకంగా హరిజనులు, దళితుల గురించి మాట్లాడేవాడు కాదు. ఆయన ఒకసారి ప్రత్యేకంగా చెప్పాడు "నేను ఎప్పుడో కుటుంబ నియంత్రణను అమలుపరచవలసింది. అనవసరంగా ఈనాడు నాకు ఐదు మంది పిల్లలు కలిగినారు" అని బాధ పడేవాడు. ఇటీవల ఆయన కుమార్తె వివాహం గురించి చర్చించాడు. ఆయన మాకు కుటుంబ స్నేహితుడు. ఇద్దరం ఒకటే ఫ్లోర్‌లో ఉండే వాళ్లం. ఆయనకు గుండె జబ్బు ఉందనే భావన లేకుండా నవ్వుతూ నవ్విస్తూ ఉండేవాడు. మూడవ అంతస్తువరకు నడచి వచ్చేవాడు. ఇద్దరమూ అసెంబ్లీలో ఒకే ఛాంబర్‌లో ఉండే వాళ్లం. 20వ తారీఖున 7.00 గంటలకు ఆయనకు టెలిఫోన్ చేశాను. కాని నాకు అప్పుడే తెలిసింది. వెంటనే హాస్పిటల్‌కు పోవడం, వారిని మరణ శయ్యపై చూడడం జరిగింది, అని చెప్పడానికి నేను చాలా బాధ పడుతున్నాము. పాటి రాజంగారిని బ్రతికించుకునేందుకు మన ముఖ్యమంత్రిగారు 45 నిముషాలపాటు అక్కడే ఆసుపత్రిలో ఉండడం కూడా జరిగింది. పాటి రాజంగారు నిజాయితీ గల, విలువలు గల రాజకీయవేత్త. కులాలకు, మతాలకు అతీతంగా ఉండేవాడు; ఆయన మృదు భాషి. చాలా నవ్విస్తూ ఉండేవాడు. ఒక సోదరుని పోగొట్టు కున్నందుకు నేను, నా కుటుంబ సభ్యులు అందరమూ కూడా చాలా బాధపడుతున్నాము. ఆయన కుటుంబానికి నా సానుభూతిని తెలియచేస్తూ, ఆయన ఆత్మ శాంతికి భగవంతుని ప్రార్థిస్తూ, శ్రీ నరసింహులు మాట్లాడిన తీరుకు నేను విచారం వ్యక్తం చేస్తూ విరమిస్తున్నాను.

డాక్టర్ పి. జగన్మోహనరావు:- అధ్యక్షా, శ్రీ పాటి రాజంగారి మరణవార్త, నేను నా నియోజకవర్గంలో ఉన్నప్పుడు తెలియచేయబడింది. నాకు చాలా ఆశ్చర్యాన్ని కలిగించింది కారణం ఏమిటంటే, రెండు ప్లానింగ్ బోర్డ్ మీటింగులలో నేను హాజరైనపుడు మొదటి మీటింగుకు ఆయన రాలేకపోయారు. అందరూ చెప్పింది ఏమిటంటే, రాజంగారు ఎప్పుడూ గైర్హాజరు కాలేదు, ఆయన మీటింగుకు రాలేదంటే బలమైన కారణం ఉంటుందని చెప్పడం జరిగింది. ఆయనకు అంత శ్రద్ధ ఉంది. అస్వస్థతగా ఉండి రాలేకపోయారు; కాని

కారణం మరొకటి కాదు. రెండవ ప్లానింగ్ బోర్డు మీటింగ్‌లో మేము ఇద్దరమూ చాలా కలిసి మెలిసి పని చేశాము. జిల్లా గురించి ఆయనను వివరాలు అడిగినప్పుడు ఆయన నిష్కల్మషంగా మాట్లాడినారు. అటువంటి మంచి వ్యక్తి ఈనాడు ఆకస్మికంగా ఈ విధంగా చనిపోయారని తెలిసి చాలా బాధ కలిగింది. ఆయన మరణం జిల్లాకు ఒక తీరని లోటని నేను భావిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వారి కుటుంబ సభ్యులకు తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతిని కలిగించమని భగవంతుని ప్రార్థిస్తూ, నా యొక్క నెల జీతాన్ని వారి కుటుంబ సభ్యులకు ఇవ్వదలచుకున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):- అధ్యక్షా, శ్రీ పాటి రాజంగారు శాసన సభ్యుడిగా – వారూ, నేనూ, ఒకేసారి ఎన్నిక కావడం, ఒకేసారి ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. మూడు పర్యాయాలు వారు నాతో శాసనసభ్యుడిగా ఉండే అవకాశం కలిగిన నాకు చాలా సన్నిహితుడుగా, మన జిల్లా వాడుగా ఉన్న వ్యక్తి; ఆయన. నిన్న ఒంగోలులో మా పార్టీ కార్యక్రమాలు ముగించుకుని వచ్చి, కరీంనగర్‌లో కలుసుకుందామని అనుకున్నాము కరీంనగర్‌లో లోకల్ సర్వీసులను ప్రవేశపెట్టడానికి ఆయన వస్తున్నాడని మేము ఎదురు చూస్తున్న తరుణంలో ఆయన మరణ వార్తను వినవలసివచ్చి మేము చాలా బాధను అనుభవించాము. పుట్టిన ప్రతివాడూ చనిపోవడం అనేది తథ్యం. అయినప్పటికి రాజంగారికి ఇంత త్వరగా మరణం వరిస్తుందని, మృత్యువు తీసుకుపోతుందని భావించలేదు. వారి అకాల మరణం వల్ల వారి కుటుంబ సభ్యులు, తల్లితండ్రులు, భార్యాపిల్లలు, బాధా పరితప్తులయ్యారు. వారు లేని లోటు మనం పూరించలేనిది. ఇప్పుడు మీరందరూ చెప్పిన గుణగణాలున్న వ్యక్తి రాజంగారు. ఒక విధంగా చూస్తే, ఒక మనిషికి ఎన్ని మంచి గుణాలుండాలో అన్ని మంచి గుణాలూ ఆయనకున్నాయి. దళితుడు అయినప్పటికీ, ఆయన చాలా నిగర్వి, నిరాడంబరుడు, శాంతమూర్తి. వారు విడిచి పెట్టిన ఆశయాలను పూర్తి చేయవలసిన బాధ్యత మన పైన ఉంది. ఆ పార్టీ, ఈ పార్టీ అని లేకుండా, నేను నా దేశానికి, నా పార్టీకి ఏమి చేస్తున్నాను? ఏమి చేయవలసిన అవసరం ఉంది అనేది గమనించి పని చేయవలసిన ఆశయానికి బద్ధుడైన వ్యక్తి రాజంగారు. అటువంటి గుణగణాలను మనం అలవర్చుకొని, దేశం కొరకు, మనం నమ్మిన సిద్ధాంతం కొరకు పని చేయాలి. కుటుంబ భారం నేను ఎంతో చూసుకోవాలి అనే ఆలోచన లేకుండా, ప్రజల సేవలో ఉన్నటువంటి వ్యక్తి ఆయన. ఆయన వదలి వెళ్లిన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని కోరుతూ, దళిత వర్గాలను బాగు చేయాలని కోరుతూ, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- "ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీ పాటి రాజంగారి మరణం పట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు." 6.00 సా.

శ్రీ పాటి రాజంగారు 1942 వ సంవత్సరంలో కరీంనగర్ జిల్లా గంభీరావు పేటలో జన్మించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదివి ఎం.ఏ. డిగ్రీ పొంది, న్యాయశాస్త్రంలో

కూడా పోస్టుగ్రాడ్యుయేటు డిగ్రీ పొందారు. తరువాత న్యాయవాద వృత్తి చేపట్టారు. వీరు అంబేద్కర్ పట్టభద్రుల సంస్థకు అధ్యక్షునిగా పనిచేశారు. కొంతకాలం ఉపాధ్యాయ వృత్తిని నిర్వహించారు. వీరు అధ్యక్షులు – మంత్రి మండలి అనే అంశంపై థీసిస్ కూడా వ్రాశారు. శాసనసభకు 1978లో ఎన్నిక కాకముందు అక్కౌంటెంటు జనరలు కార్యలయంలో ఆడిటరుగా కూడా కొంత కాలం పనిచేశారు. 1978–83, 1983–84 సంవత్సరాల మధ్య శాసనసభ్యునిగా చేసిన తరువాత తిరిగి 1989లో జరిగిన సాధారణ ఎన్నికలలో శాసనసభకు ఎన్నికై నేరెళ్ల నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వీరు శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డిగారి మంత్రివర్గంలోనూ, ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డిగారి మంత్రి వర్గంలోనూ మంత్రిగా పనిచేశారు. వీరికి అప్పగించిన మధ్యతరహా నీటి పారుదల శాఖను, ఉన్నత విద్యాశాఖను అత్యంత సమర్థవంతంగా నిర్వహించారు. వీరికి భార్య, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

వీరు తీవ్ర హృద్రోగానికి గురై అకస్మాత్తుగా నిన్నటి ఉదయం నిజాం హాస్పిటల్‌లో కన్ను మూశారు. వీరికి 51 సంవత్సరాలు.

వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలపాటు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిమిషాలపాటు నిలబడి మౌనం పాటించారు.)

సభను రేపు ఉదయం 8.30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి మంగళవారం, 21 డిసెంబరు, 1993 తేదీ ఉదయం 8.30 గం.టలకు సమావేశమగుటకు సాయంత్రం 6.05 గం.లకు వాయిదా పడినది)